# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 4 అక్టోబర్ 2023 — 16 పేజీలు


### ఎన్నికల ప్రవర్తనా నియమావళి

## పకడ్బందీగా అమలు చేయాలి



2లో..


**హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

*హన్మకొండ, ప్రభాతవార్త*

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పటా న్నయక్ అధికారులకు సూచించారు.

## మైనార్టీల సంక్షేమమే... ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



2లో..

*హన్మకొండ, ప్రభాతవార్త*

మైనార్టీ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం మైనార్టీబంధు పథకాన్ని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడుతూ గతంలో ఉన్నటు వంటి పార్టీలు మైనార్టీలను ఓట్ల కోసం మాత్రమే వాడుకు న్నారన్నారు. దేశంలో ఎక్కువ కాలం పాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ ఎం చేసిందో అందరికీ తెలుసు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముస్లిం సోదరులను రాజకీయంగా ఆర్ధికంగా అభివృద్ది పరిచే విధ ంగా అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. విద్యారంగంలో ఒక్కొక్క విద్యార్ధిపై రూ.1,20వేలు వెచ్చించి నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు.

- అభ్యర్థుల ఎంపికలలో తలమునకులైన రాజకీయ పార్టీలు
- ఎన్నికల కసరత్తులో అధికారులు

2లో..



## రాష్ట్రంలో ఏర్పడ్డ ఎన్నికల వాతావరణం

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

శాసనసభ ఎన్నికలో త్వరలో జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 10వ తేదీ లోపల రానున్నదని వస్తున్న వార్తల కారణంగా తెలంగాణ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. రాజకీయ పార్టీలను అభ్యర్థుల ఎంపికలో తల మునకులై ఉన్నాయి. అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే 115 మంది అభ్యర్థులను..

ప్రకటించి ముందుంజలో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తూ మొదటి జాబితా ప్రకటించడానికి సిద్ధమైంది. బీజేపీ పార్టీ పోటీ చేసే అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించి ఎంపికపై దృష్టి సారించింది. గెలిచే సెగ్మెంట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రకటించనున్నదని ఆ పాఈర్ట నాయకులు పేర్కొంటున్నారు. అభ్యర్థులను ప్రకటించిన అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పటికే వారు వారి నియోజకవర్గం ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో మహబూబ్‌నగర్, నిజమాబాద్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ములుగు జిల్లాలో సమ్మక్క, సారమ్మ పేరు మీద రూ.900ల కోట్లతో ఆదివాసీ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నిజమాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వస్తామని ధీమాతో జోష్ మీదున్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీముల గురించి ఆ పార్టీ నాయకులు గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి ముఖ్య మంత్రి..

16లో...

## కేటీఆర్ పర్యటన సందర్భంగా భారీగా బందోబస్తు ఏర్పాట్లు

**వరంగల్ పోలీస్ కమి షనర్ ఏ.వి.రంగనాథ్**



*వరంగల్ క్రైం అక్టోబర్ 03 ప్రభాతవార్త:*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిల్, హనుమకొండ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభో త్స వాలతో పాటు శంఖుస్థాపనలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ ఈ నెల 6వ తేరీన రానున్నారు. ఈ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్...

## కాంగ్రేస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

16వ పేజీలో...



**ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క**

*ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :*

కాంగ్రేస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఇంటింటికి ఆరు గ్యారంటి స్కీముల ప్రచారం లో భాగంగా ఆమె గుర్రంపేట, చత్రిప్పుల పల్లె, సర్వాపూర్ గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. సందర్భంగా సుమారు 150 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రేస్‌లో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నారు. అలాగే నర్సింగాపూర్, లక్ష్మీదేవిపేటలో సైతం 20 మంది చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరే వారిని సీతక్క కండువా కప్పి ఆహా ్వనించారు. ఆమె మాట్లాడుతూ రెండవ విడత దళిత బంధు, గృహలక్ష్మీ పథకంలో అర్హులకు అన్యాయం జరిగిందని, ఇల్లు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులను ఇళ్లలోకి రానివ్వ వద్దని, కరోనా సమయంలో, వరదలు వచ్చిన అండగా నిలబడింది నేనేనని ఆమె తెలిపారు. తాను ములుగు నియోజకవర్గంలో ఎన్నడు రాజకీయం చేయలేదని, ఎవరిని ఇబ్బంది పెట్టలేదని, సేవా భావంతోనే ఉన్నానని అన్నారు. కాంగ్రేస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీములు రైతులకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఏటా పట్టాదారులకు రూ. 15 వేలు..

## 1/70 కేసులో బీఆర్ఎస్ నాయకులదే కీలక పాత్ర

2లో..

- అధికార పార్టీల నాయకులు చేయలేనిది సీతక్క చేస్తారా?
- అధికార పార్టీ నాయకులు నమ్మించి మోసం చేశారు
- ఆధారాతో నిజాలు బయట పెడతాం
- అందరికీ ప్రజా సేవకురాలు సీతక్క, తాలూకా సంపత్

*మంగపేట అక్టోబర్03, ప్రభాతవార్త* మంగపేట మండలాన్ని 1/70 చట్టం అమలు చేయడంతో బిఆర్ఎస్ నాయకులు..

# 1/70 కేసులో బీఆర్ఎస్ నాయకులదే కీలక పాత్ర

*మంగపేట అక్టోబర్03, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :** మంగపేట మండలాన్ని 1/70 చట్టం అమలు చేయడంతో బిఆర్ఎస్ నాయకులు కీలక పాత్ర పోషించారని వారి ప్రోద్భలంతోనే మంగపేట మండలాన్ని 5వ షెడ్యుల్‌లోకి తీసుకు వచ్చేలా చేశారని, నమ్మితే బిఆర్ఎస్ నాయకులు నిలువునా మోసం చేశారని, కోర్టుకు సైతం తప్పుడు పత్రాలు సమర్పించారని త్వరలోనే నిజాలు ఆధారాలతో బయట పెడతామని కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు తాలూకా సంపత్ హెచ్చరించారు. ములుగు ఎమ్మెల్యే సీతక్కను రాజకీయంగా ఎదుర్కోలేక అనేక మార్గాల్లో బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని మంగపేట మండలం కేసును పక్కదారి పట్టించడానికి లక్షలాధి రూపాయలు ఎవరికి ఇచ్చారో, కేసు ఏవిధంగా ఎవరు మలుపు తిప్పారో మంగపేట మండల ప్రజలందరికీ తెలుసునని అయితే చేసింది చెప్పుకోలేని నాయకులు ఇతరులపై తప్పుడు ప్రచారం ఎందుకు చేస్తున్నారని సంపత్ ప్రశ్నించారు. అధికార పార్టీలో ఉండి ప్రతిపక్ష నాయకురాలు సీతక్క మంగపేట మండలానికి చెందిన కేసు విషయంలో సహకరించారు అని చెప్పుకోవడం సిగ్గు చేటని, బిఆర్ఎస్ నాయకులకు సిగ్గు ఉంటే నిజాలు మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. చేసిన పనిని చెప్పుకోలేని నాయకులు వారు నాయకులా అని ఆయన ప్రశ్నించారు. మంగపేట మండలం నుండి కొందరు పెద్దలు పార్టీలకు అతీతంగా ఇరు వర్గాలకు న్యాయం చేయాలని, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ప్రణాళికా సంఘం చైర్మెన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌లను కలిసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వద్దకు తీసుకెళ్ళింది నిజం కాదా కేటీఆర్ ప్రభుత్వ సీఎస్‌కు ఫోన్ చేసి మంగపేట సమస్యను పరిష్కరించాలని కోరింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. వారిని కలిసిన వారిలో మంగపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కూడా



ఉన్నారని దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. బిఆర్ఎస్ నాయకులను కలిసిన తర్వాతనే కేసు మలుపు తిరిగిందని అయితే మంగపేట మండలంలో గిరిజనులకు, గిరిజనేతరులకు న్యాయం చేయాలని మండల ప్రజలందరం కొట్లాడుతుంటే అధికార పార్టీ నాయకులు వారి స్వార్థం కోసం ఒక వర్గానికే కొమ్ము కాస్తున్నారని ఇది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క ఒక వర్గానికే అనుకూలంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పు కోవడం సిగ్గుచేటని విమర్శించారు. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు గిరిజనే తరులకు వ్యతిరేకంగా ములుగు ఎమ్మెల్యే సీతక్క వ్యవహరిస్తున్నారని ప్రచారం చేస్తున్నారని ములుగు జిల్లాలో అధికార పార్టీకి చెందిన నాయకులు ఎవరు ఎన్ని జిమ్మిక్కు రాజకీయాలు చేసినా సీతక్కను ఓడించ లేరని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని అధికార పార్టీల నాయకులు డబ్బుల సంచులతో పుట్టల్లో నుండి పాముల్లా బయటకు వస్తున్నారని ప్రజల్లో విద్వేశాలు రెచ్చ గొట్టాలని చూస్తున్నారు. వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని సీతక్కపై ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. సీతక్క చేస్తున్న ప్రజా సేవ తెలంగాణాలో ఏఒక్క మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు అయినా చేస్తున్నారా, వారికి వారి నియోజక వర్గాల్లో ఉన్న గ్రామాల పేర్లు కూడా సరిగ్గా తెలియని వారు నాయ కులుగా ఉన్నారని, సీతక్క చేస్తున్న సేవకు పార్టీకు అతీతంగా, దేశ విదేశాల్లో ఉన్న ప్రజలు అభి నందిస్తుంటే అది మన అధికార పార్టీకి చెందిన నాయకులకు కనిపించడం లేదని కళ్ళు ఉన్న కబోదుల్లా వ్యవహరిస్తున్నారని సంపత్ విమర్శించారు. మంగపేట మండలంలో 5వ షెడ్యుల్ కోర్టు తీర్పుపై ఇకనైనా ములుగు ఎమ్మెల్యే సీతక్కపై అసత్య ఆరోపణలు మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు బట్ట కాల్చి పక్క వారిపై వేయడం వారికి అలవాటేనని ఆయన అన్నారు. అధికారంలో ఉన్న నాయకులు చేయలేని పనిని ప్రతిపక్ష ఎమ్మెల్యే సీతక్క చేశారని ప్రచారం చేయడం అవివేకమని మంగపేట మండల ప్రజలను నమ్మించడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబద్దాన్ని నిజం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు నమ్మరని అధికార పార్టీలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిసి మంగపేట మండలాన్ని 1/70 చట్టం తేవడంలో చక్రం తిప్పారని ఇది బహిరంగ రహస్య మన్నారు. దీనిపై అధికార పార్టీ నాయకులు చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. త్వరలోనే అన్ని ఆధారాలతో ప్రజల వద్దకు వెళ్ళి నిజాలు వెల్లడిస్తామన్నారు. మండల ప్రజల మనోభావాలతో ఆటలాడ వద్దని ఆయన హెచ్చరించారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

*హన్మకొండ,ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పటా న్నయక్ అధికారులకు సూచించారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎంసిసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్దనా నియమావళిని అమలు పరిచేప్లయింగ్ స్క్వాడ్ టీమ్,సర్వైవల్ స్టాటిస్టికల్ టీమ్,మీడియా సర్వైవల్ టీమ్,మీడియా వీవింగ్ టీములకు సంబంధించిన అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ పరిశీలకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల అధికారులు సరైన శిక్షణ పొంది ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వ హించడానికి కృషి చేయాలనిఅందుకు తగిన విధంగా శిక్షణ అవగాహన పొందాలని సూచించారు. ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణంగా అధ్య యనం చేయా లన్నారు. ఎన్నికల నిబంధ నలను ఎవరూ అతిక్ర మించకుండా చూడా లని ఎన్నికల కోడ్



అమలు లోనికి వచ్చిన క్షణం నుండే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లోనికి వస్తుందని అందుకుగానుఎన్నికల నిబంధనలను పాటించే విధానంపై ప్రత్యేకంగా శ్రద్ద పెట్టాలని అందుకు మీరు నియోజకవర్గం మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. ఎన్నికల విధుల పట్ల సీరియస్ ఎఫర్ట్ పెట్టాలని మీతో నియ మింపబడిన సహ అధికారులతో మంచి అవగాహన పెంపొందించు కోవాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన మొదటి రోజు నుండే వందశాతం పనులు మొదలు పెట్టేలా సిద్ధం కావాలని ఎన్నికల రిపోర్టులు సకాలంలో సమర్పించేలా పనితీరు పెంపొం దించుకోవాలని సూచి ంచారు.ఎన్నికల సిబ్బంది సమన్వయ ంతో సమస్యలు తలెత్తకుండా సజావుగా విదులు నిర్వ హించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ,ట్రైనీ కలెక్టర్ శ్రద్ద శుక్ల,పిడి డిఆర్‌డిఏ శ్రీనివాస్‌కుమార్,జడ్పీ సీఈవో వెంక టేశ్వర్లు,రెవెన్యూ డివిజన్ అధికారి రమేష్,నోడల్ అధికారులు,ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏర్పడ్డ ఎన్నికల వాతావరణం

*వరంగల్ ప్రతినిధి ప్రభాతవార్త :*

శాసనసభ ఎన్నికలో త్వరలో జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 10వ తేదీ లోపల రానున్నదని వస్తున్న వార్తల కారణంగా తెలంగాణ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. రాజకీయ పార్టీలను అభ్యర్థుల ఎంపికలో తల మునకులై ఉన్నాయి. అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే 115 మంది అభ్యర్థులను ప్రకటించి ముందుంజలో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తూ మొదటి జాబితా ప్రకటించడానికి సిద్ధమైంది. బీజేపీ పార్టీ పోటీ చేసే అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించి ఎంపికపై దృష్టి సారించింది. గెలిచే సెగ్మెంట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రకటించనున్నదని ఆ పాఈర్ట నాయకులు పేర్కొంటున్నారు. అభ్యర్థులను ప్రకటించిన అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పటికే వారు వారి నియోజకవర్గం ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో మహబూబ్‌నగర్, నిజమాబాద్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ములుగు జిల్లాలో సమ్మక్క, సారమ్మ పేరు మీద రూ.900ల కోట్లతో ఆదివాసీ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నిజమాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వస్తామని ధీమాతో జోష్ మీదున్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీముల గురించి ఆ పార్టీ నాయకులు గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి ముఖ్యమంత్రి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని, ఇక ఈ సారి కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు అడ్డుకోలేరని ఆ పార్టీ నాయకులు ధీమాతో ఉన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభలో ఇచ్చిన హామీలతో ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం ఏర్పడింది. మరో నాలుగు బహిరంగ సభలు ఉత్తర దక్షిణ తెలంగాణ జిల్లాలో ప్రధానమంత్రి సభలు ఏర్పాటు చేసినట్లు అయితే తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ నాయకులు భరోసా వ్యక్తం చేస్తున్నారు. ఇక అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకత్వం ముచ్చటగా మూడవసారి అధికారంలోకి వస్తామని చెప్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలోకి వస్తామని ఆశతో ఉన్నారని, తెలంగాణ ప్రజలు వారి ఆశలను అడియాసలు చేస్తారని పేర్కొంటున్నారు. బీజేపీకు డిపాజిట్లు కూడా రావని, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఎద్దేవా చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకు పోటీ చేయడానికి అభ్యర్థులే కొన్ని నియోజకవర్గాల్లో కరువయ్యారని విమర్శిస్తున్నారు. ట్విట్టర్ల వేదికగా మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ఒకరిపై ఒకరు తీవ్రమైన విమర్శలు చేసుకుంటున్నారు. ఆదివారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతి నివేదిక బహిరంగ సభలో రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ప్రగతి నివేదిక సభ ఎన్నికల సభగా మారిందని, అధికార పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరోసారి తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రులు కోరారు. ప్రతిపక్షాలపై కేటీఆర్ దుమ్మెత్తి పోశారు. విమర్శలు, ప్రతి విమర్శలు బహిరంగ సభలు ప్రారంబోత్సవాలు శంకుస్థాపనలతో తెలంగాణ మొత్తం ఎన్నికల హీటెక్కింది. మరోవైపు అధికార యంత్రాంగం ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఈ నెల 3 నుండి సెంట్రల్ ఈసీ టీం రాష్ట్రంలో పర్యటించనున్నది. ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాలో కలెక్టర్‌లు తల మునుకలై ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఎన్నికలు ఎప్పుడు జరిగినా జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్‌లు ఇప్పటికే ప్రకటించారు.

# మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

*హన్మకొండ,ప్రభాతవార్త*



**మొదటి పేజి తరువాయి :** మైనార్టీ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.మంగళవారం మైనార్టీబంధు పథకాన్ని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి పార్టీలు మైనార్టీలనుఓట్ల కోసం మాత్రమే వాడుకున్నారన్నారు.దేశంలో ఎక్కువ కాలం పాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ ఎం చేసిందో అందరికీ తెలుసు అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముస్లిం సోదరులను రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి పరిచే విధ ంగా అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యారంగంలో ఒక్కొక్కవిద్యార్థిపై రూ.1,20వేలు వెచ్చించి నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తునా ్నరని అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పాటు పడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మన్నారు.మిగతా పార్టీలు మత విద్వేషాలు మత కల్లోలాలు చేస్తూ మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నారని అన్నారు.అలాంటి పార్టీలకు ప్రజలు గట్టిగా బుద్ది చెప్పాలని తెలిపారు.మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతేయాజ్, జిల్లా గ్రంథాలయ సంస ్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్,ముస్లిం మత నాయకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చేతి,కులవృత్తులకు బిఆర్ఎస్ పెద్దపీట

*ఎండపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతి,కులవృత్తులను కాపాడేందుకు గాను ఆ వృత్తులపై ఆధారపడి జీవనం సాగించే వారికి ఎన్నో పథకాలను,రాయితీలను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్నారని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో సోమవారం రాత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కార్యక్రమానికి పెద్దపెల్లి పార్లమెంటు ఆవిష్కరించారు.జగిత్యాల జిల్లా ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం వాడల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం 2022-23 కింద మంజూరైన రూ.10 లక్షల నిధుల సిమెంట్ కాంక్రీట్ రెండు రోడ్లకు,జాతీయ ఆరోగ్య మిషన్ 2022-23 కింద మంజూరైన రూ.20 లక్షల నిధుల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణమునకు శంఖుస్థాపనలు చేశారు.నాణ్యతతో కూడిన విద్యుత్,నీళ్లు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గుల్లకోట గ్రామ సర్పంచ్ స్వరూపగౌడ్,తిరుపతిగౌడ్,ఎంపిటిసి సభ్యురాలు గొల్లపల్లి శ్రీజమల్లేశంగౌడ్,వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కునమల్ల లక్ష్మిలింగయ్య,కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్,జిల్లా ప్రజా పరిషత్ సభ్యురాలు బొడ్డు సుధారాణిరామస్వామి,వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ చైర్మన్ పాలకుర్తి వెంకటేష్,ఏలేటి కృష్ణారెడ్డి,గౌడ సంఘం అధ్యక్షులు బుసారపు రమేష్‌గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు జల్లెల్ల కనకయ్యయాదవ్,బిఆర్ఎస్ పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్,బిఆర్ఎస్ పార్టీ నేతలు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల పొట్ట కొట్టిన ఎమ్మెల్యే



### డబ్బాలు తొలగించడం భావ్యమా
### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి ధ్వసం

పరకాల,ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని మహంకాలి గుడి ప్రాంతంలో డబ్బాలు వేసుకుని జీవిస్తున్న సామాను ్యల పొట్ట కొట్టారని స్తానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ధ ్వజమెత్తారు.డబ్బాలను తొలగించి నిరుపేదల జీవితాలను చింద్రం చేయడం అది రాబోయే ఎన్నికలోల శాపంగా పరిణమిసు ్తందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పురపాలక సంఘం కమిషనర్ కూడా ఎమ్మెల్యే తొత్తుగా మారాడని ఆరోపించారు.మంగళవారం ఆ ప్రదేశాన్ని సందర్శించిన బిక్షపతి విలేకరులతో మాట్లాడారు. పూర్వకాలం నుండి మోరే వంశస్తుల ఇలవేల్పుగా మహంకాలి గుడి సర్వే నెంబర్ 1002 రెండులో ఐదు గుంటల విస్తీర్ణంలో ఆలయ ప్రాంగణంలో ఉన్న డబ్బాలపైజీవనం కొనసాగిస్తున్నారన్నారు. నిరుపేదల డబ్బాలు పెట్టుకుని జీవనం కొనసాగిస్తుంటే పేదల అభివృద్ధి అంటూ దళితులను మోసం చేయడం లోపర్చుకోవడం అన్యాయం చేయడమే అభివృద్దా అని ప్రశ్నించారు.దళితబంధు గృహలక్ష్మి పేరుతో మాయ మాటలు చెప్పి మోసం చేయడమే ఎమ్మెల్యే దర్మారెడ్డి సంస్కృతికి నిదర్శనం అన్నారు. ఇప్పటికే నియోజవర్గంలో గ్రామాల్లో వ్యతిరేకత ప్రారంభమైందని మహ ంకాలి అమ్మవారి స్థలాన్ని కబ్జా చేసి మోసానికి పాల్పడితే రాబోయే రోజుల్లో అమ్మవారే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, కాచం గురుప్రసాద్,దేవునూరి మేఘ నాథ్, కొలనుపాక భద్రయ్య,దుబాసి వెంకట స్వామి రంజిత్,నిరంజన్,రాజు పాల్గొన్నారు.

# సామాజిక హక్కులు కేవీపీఎస్‌తోనే సాధ్యం

### కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి
### మంద సంపత్

పరకాల,ప్రభాతవార్త



సామాజిక హక్కులు కులవివక్ష పోరాట సమితితోనే సాధ్యం అవుతాయని కుల వివక్ష పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్ అన్నారు.కేవీపీఎస్ 25వఆవిర్భావ దినోత్స వం సందర్బంగా మంగళవారం పరకాల పట్టణంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద సంపత్ పాల్గొని మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 25 సంవత ్సరాలు ఆత్మ గౌరవం, సమానత్వం, కుల నిర్మూలనకైదళిత, గిరిజన బలహీన వర్గాల తదితరులుపై కొన సాగుతున్న సామాజిక ఆర్ధిక సమానత్వం సామా జిక ఉద్యమాల ఆశయాలను కొన సాగుతున్నారు. దళిత బడుగు పీడితవర్గాల ఐక్యతకై కులాంతర వివాహాలను ప్రోత్స హిస్తూ కుల వివక్ష కుల వ్యవస్థ నిర్మూ లించాలనుకునే ఏ కులంలో పుట్టిన వారైనా సంఘంలో పని చేయవచ్చని తెలిపారు. భిన్న ప్రాయాలు కలిగిన సామాజిక ఆర్ధిక న్యాయసాధనకు కలిసి పని చేయవచ్చని దళితులందరికీ ఉపాధి ఉద్యోగ సంక్షేమ పథకాల అమలుకై దళిత ఉద్యోగుల హకు ్కల సమస్యల పరిష్కారం చేస్తుందన్నారు. గత 25సంవత్స రాల్లో అనేక రకాల విజయాలను సాధించిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ బాద్యుడు బొట్ల రాజేందర్,జిల్లా సహాయ కార్యదర్శి మామిడి రమేష్,కమిటీ సభ్యులు హర్షం రామ్కి,రేణిగుంట్ల చందర్,నాయకులు చింతల సుధాకర్, చిరంజీవి, సురేష్, కిరణ ్, విజయ్,వాసు,బొచ్చుకళ్యాణ ్ తదితరులు పాల్గొన్నారు.

# పందులు విజృంభిస్తున్న పట్టించుకోని పురపాలకం

### ఇది పరకాల సెగ్మెంట్‌లో విచిత్రం
### కోతులు,పందులు,కుక్కల స్వైర విహారం

పరకాల,ప్రభాతవార్త



పరకాల పురపాలక సంఘం పరిధిలో ఏది విజృంభించిన పట్టించుకోరు.వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్న అస్సలు కనబడదు.కోతులు పందులు ఇండ్లను పంట చేలను ధ్వంసం చేస్తున్న చర్యలు శూన్యం.అల్పపీడన వర్షాలతో బురద గుంటల్లో నీళ్ళు నిలిచి దోమలు వ్యాప ిస్తున్న నివారణ చర్యలు శూన ్యమని పరకాల ప్రాంత జనంఈసడించుకుంటున్నారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి చేశామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు చేసిందేమి లేదని ఆరోపిస్తున్నారు.లోతట్టు ప్రాంతాల అభివృద్ధి పదేళ్ల కాలంగా పరిష్కరించక పోవడంతో జనాలు ఈసడించుకుంటున్నారు. కనబడని అభివృద్ధి పట్ల చేసినట్లుగా చెబుతు న్నారని విపక్షాలు తీవ్రంగా ఆరోపణలు చేస్తున్న పట్టింపు లేదని పలువురు విమర్శిస్తున్నారు.ఒకవైపు కోతులు ఇండ్లపై పడి నాశనం చేస్తున్నాయి.మరో వైపు పందులు పంట చేలను మేస్తూ నాశనం చేస్తున్నాయి.మరో వైపు సైడు కాలువలు లేక విష జ్వరాలు విజృంభిస్తున్నా పాలకులు తీసుకున్న చర్యలు శూన్యం అని జనం విమర్శిస్తున్నారు.

# ప్రాణాలైనా ఇస్తాం...భూమిని ఇవ్వం

### బాధిత గ్రామాల రైతుల హెచ్చరిక

పరకాల,ప్రభాతవార్త




తమకు జీవనదారమైన భూముల కోసం ప్రాణాలైనా ఇస్తా_ం అయినా పంట భూములను వదులుకోమని గ్రీన్‌ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులు ఆ గ్రామ వ ్యక్తం చేశారు.నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి తమ భూములు ఇవ్వమని రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం పరకాల ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.అనంతరం పరకాల హన్మకొండ రహదారిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి రాస్తారోకో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఏడాది పొడవునా మూడు పంటలు పండించుకునే పంట పొలాలను ఇచ్చేది లేదని రైతులు తేలి ్చ చెప్పారు.గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాన్ని వెంటనేరద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.కోట్లాది రూపాయలు విలువ చేసే వ్యవసాయ భూములను ఇవ్వబోమని స్పష్టం చేవారు.తమ వ్యవసాయ భూములను బలవంతంగా లాకుంటే చావే శరణ్యమని తేల్చి చెప్పారు.కోర్టులో కేసు ఉండగా ప్రధాని రోడ్డు నిర్మాణానికి ఎలా శంకుస్థాపన చేస్తారని ప్రశ్నించారు.కేవలం అంబానీ అదానీల సౌకర్యం కోసమే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేస్తున్నారని రైతులు ధ్వజమెత్తారు.కార్యక్రమంలో రైతులు బొల్లు సమ్మిరెడ్డి,బూర్గుల రామచంద్రరావు, బొజ్జం రఘు,మొగిలి, ప్రభాకర్, సత్య నారాయణ, స్వరూప,ఆయా మండలాల నుంచి రైతులు పాల్గొన్నారు.




## తునికి దుంగలు పట్టివేత



గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త

గూడూరు అటవీ రెంజ్‌లోని అటవీ ప్రాంతం నుండి అక్రమంగా ట్రాక్టర్‌లో తరలిస్తున్న తునికి దుంగలను పట్టుకొని మంగళవారం కేసు నమోదు చేసినట్లు గూడూరు ఎఫ్ఆర్వో సురేష్ తెలిపారు. మండలంలోని దొరవారితిమ్మాపురం గ్రామానికి చెందిన పిడబోయిన రాకేష్, పూనెం సారయ్య, పిడబోయిన విజయకుమార్‌లో ట్రాక్టర్‌లో అ క్రమంగా తునికి దుంగలు తరలిస్తుండగా కార్లాయి గ్రామ శివారులో అటవీ సిబ్బంది పట్టుకున్నట్లు తెలిపారు. వెంటనే తునికి దుంగలతో ఉన్న ట్రాక్టర్‌ను గూడూరు అటవీ కార్యాలయానికి తరలించి అక్రమ రావాణాకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుకున్న తునికి దుంగల విలువ రూ.1.03 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ దాడిలో ఎఫ్ఎస్ఓలు శ్రీను, జగ్గయ్య, సిబ్బంది మోహన్, కార్తీక్, మొగిలియ్య, బ్యాస్‌క్యాంపు సిబ్బంది పాల్గొన్నట్లు ఎఫ్ఆర్వో తెలిపారు.

## ప్రజా ఆశీర్వాద యాత్ర
## గడప గడపకు బీఎస్పీ



### -డాక్టర్ గుండాల మదన్ కుమార్

నెక్కొండ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

డాక్టర్ గుండాల మదన్ కుమార్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని ప్రజా ఆశీర్వాద యాత్ర గడపగడపకు బీఎస్పీ మంగళవారం దీక్షకుంట్ల పరికిరా అమీర్పేట్ నెక్కొండ హెడ్ కోటర్‌లో పెద్ద ఎత్తున నోట్ ఇవ్వండి ఓటు వేయండి బీఎస్పి శ్రేణులు సంఘ నాయకులతో మహిళలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గుండాల మదన్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమాల ద్వారా అధికారంలోకి వచ్చిన నాయకుడు రేపు చేరినాక తెప్ప తగలేసినట్లు ఉద్యమకారులను వదిలేసినాడు.హైదరాబాద్ కేంద్రంగా తన తాబేదారులే భూదందా ఏజెంట్తో ధరణి సాఫ్ట్వేర్ను తీసుకువచ్చి దశాబ్దాల కాలం నాటి భూ యజయాన్య రికార్డులు లేక ఆందోళన పడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బాధ్యతలు జిల్లా కార్యదర్శి బుర్రి సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాసం రమేష్, ఒంటరి రాములు, తనుగుల శ్రీకాంత్, గజ్జి దయాకర్, సారం ప్రసంగి చందు ప్రవీణ్, భాస్కర్ యాకుబ్, సంఘ నాయకులు కుల నాయకులు, యూత్ అధ్యక్షులు పెద్ద ఎత్తున జన సమూహంతో విజయవంతం చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
-ఎంఎల్‌హెచ్‌పి వైద్యాధికారిణీ డాక్టర్ వందన
-రేగులగూడెంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

కాటారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌హెచ్‌పి వైద్యాధికారిణీ డాక్టర్ వందన అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆరోగ్య శిబిరంలో బీపీ, షుగర్‌లను గుర్తించి వారికి మందులను పంపిణీ చేశారు. అలాగే గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ప్రసవం చేసుకోవాలని తెలియపరిచారు. సీజన్‌లో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కాచిన నీటిని వడపోసి తాగాలని, చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎయిర్ కూలర్‌లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకూడదని, టైర్లు, కొబ్బరి బొండాలు ఇంటి చుట్టూ ఉండరాదని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం రజినితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-జీలపల్లి సర్పంచ్ కొడపర్తి మల్లిక-సత్యనారాయణ -లింగాపూర్‌లో ప్రజలకు త్రాగునీరు అందజేత -హెచ్‌పి మోటర్ దించి మోటర్‌తో త్రాగునీటి సరఫరా



మహముత్తారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలోని జీలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో మంగళవారం జీలపల్లి సర్పంచ్ కొడపర్తి మల్లిక-సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామస్థులకు త్రాగు నీటిని అందజేశారు. చేతిపంపులలో 1హెచ్‌పి మోటర్ దించి మోటర్ ద్వారా త్రాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. కావున గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా లింగాపూర్ గ్రామ ప్రజలు సర్పంచ్ సేవల పట్ల అభినందించారు. ఈకార్యక్రమంలో 3వ వార్డు సభ్యులు మేడిపల్లి కిరణ్, గ్రామశాఖ అధ్యక్షుడు వావిళ్ల శ్రీశైలం, గ్రామస్థులు పాల్గొన్నారు.

# క్రీడోత్సవాల్లో ప్రతిభ చాటిన సిద్ధార్థ విద్యార్థులు



చెన్నూరావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మండల స్థాయి క్రీడోత్సవాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి బహుమతులు సాధించినట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు.గత నెల 29,30 తేదీలలో సూరిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన డివిజన్ స్థాయి,మండల స్థాయి క్రీడోత్సవాల్లో కబడ్డీలో సీనియర్ విభాగంలో అండర్ 17 జూనియర్ విభాగంలో అండర్ 14లో ప్రథమ బహుమతి సాధించారన్నారు. నర్సంపేటలో నిర్వహించే డివిజన్ స్థాయిలో ఆడనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి, పీఈటీలు పొన్నం రమేష్, ఆరె రాజు, అల్లంలేని రవికుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వరరావు వర్ధంతి వేడుకలు



చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల సొసైటీలో అర్సనపల్లి వెంకటేశ్వరరావు వర్ధంతి వేడుకలు సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. ప్రాథమిక వ్యవసాయ సంఘ చైర్మన్ మాట్లాడుతూ ఏవిఆర్ న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని 1957 సంవత్సరంలో స్థాపించాడని అన్నారు.అంతేకాకుండా ఆయన వివిధ గ్రామల్లో పొదుపు సంఘాలను ప్రారంభించారు.ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పత్తి నాయక్, స్థానిక సర్పంచ్ కుండే మల్లయ్య, మండల పార్టీ కన్వీనర్ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, మండల కో ఆప్షన్ మహమ్మద్ గఫర్, సొసైటీ డైరెక్టర్లు రాజు, మజ్జిగ రాంబాబు, మహేందర్ రెడ్డి, నరేందర్, సొసైటీ సిబ్బంది సీఈఓ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీలో చేరిన అట్టెం రమేష్ ముదిరాజ్

-ముదిరాజ్‌లకు బిఎస్పీ పార్టీ అండగా ఉంటుంది.. -స్వాగతం పలికి పార్టీ కండువా వేసిన రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ -నియోజకవర్గ బాధ్యతలు అతి త్వరలో అని ప్రకటన -బిఆర్ఎస్‌ను రాజకీయంగా సమాధి చేస్తాం : అట్టెం రమేష్ -మంథనిలో రమేష్ రాకతో బలోపేతం కానున్న బిఎస్పీ




మహముత్తారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం టిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు అట్టెం రమేష్ ముదిరాజ్‌కి బిఎస్‌పి రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వయంగా పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు పలువురు బిఆర్ఎస్, ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున చేరినట్లు ప్రకటించారు. అనం తరం అట్టెం రమేష్ ముదిరాజ్ మాట్లా డుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 60% ఉన్న బీసీ కులాలను రాజకీయంగా అనగదొక్కుతున్న బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా బొంద పెట్టాలని పార్టీకి బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేస్తున్న బిఎస్‌పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కృషి గొప్పదని అన్నారు. అన్ని కులాలలో ఉన్న నిరు పేద ప్రజల న్యాయం కోసం ఈసారి మంథనిలో బిఎస్పీని ఖచ్చితంగా గెలిపించుకుంటామని తెలి పారు. ఈసందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..అట్టెం రమేష్ ముదిరాజ్‌కి అతి త్వరలోనే నియోజకవర్గ బాధ్యతలు అప్పచెబుతామని అన్నారు. బిఎస్‌పిలో చేరికకు ఎంతగానో కృషి చేసినటువంటి మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిళ్ల రాకేష్, ఇంచార్జ్ కందుగుల రాజన్నకి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవునూరి సంపత్‌కి జిల్లా ఇంచార్జ్ మలుమూరు చంద్రశేఖర్‌కి రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంథని, రామగిరి, ముత్తారం మండలాల నుండి బిఎస్‌పిలో పెద్ద ఎత్తున చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మంథని నియోజకవర్గ మహిళా కన్వీనర్ గద్దల స్రవంతి శంకర్, మహముత్తారం మండల అధ్య క్షుడు రామగిరి రాజు, ఉపాధ్యక్షుడు మహేష్, పలిమెల మండల అధ్యక్షుడు కల్లూరి వెంకట్, గోపి తదితరులు పాల్గొన్నారు.




## బిజెపితోనే మహిళలకు సముచిత స్థానం

-చిన్నతూండ్ల నుండి బిజెపిలో చేరికలు



మల్హర్‌రావు, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మహిళలకు సముచిత స్థానం బిజెపితోనే సాధ్యం అని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, మంథని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. మంగళవారం మంథని బిజెపి పార్టీ కార్యాల యంలో మల్హర్‌రావు మండలంలోని చిన్నతూండ్ల గ్రామ మాజీ సర్పంచ్ విజయగిరి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షురాలు బందెల లక్ష్మీతో సుమారు 50మంది మహిళలు బిజెపి నాయకులు సునీల్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ..చట్ట సభల్లో 33శాతం మహిళా బిల్లును ప్రవేశపెట్టి ప్రపంచానికి భారతదేశాన్ని మార్గదర్శకంగా ప్రధాని నరేంద్ర మోడీ చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, బిజెపి మల్హర్‌రావు మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్, మల్హర్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య, నాయకులు పులిగంటి రాయమల్లు, మేకల రాజు, కోరబోయిన మల్లిఖార్జున్, మంథని పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు రాకున్న ఎమ్మార్పిఎస్ అండగా ఉంటుంది

-ఎమ్మార్పిఎస్ మండల నాయకులు పుల్యాల రాజయ్య



మహముత్తారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని యామన్‌పల్లి గ్రామ పంచాయతీలోని ఎస్సీ మాదిగ వాడలోని ప్రజలకు జరుగుతున్న అన్యాయాల గురించి ఎమ్మార్పిఎస్ మండల నాయకులు పుల్యాల రాజయ్య అడిగి తెలుసుకున్నారు. దళిత బంధు, గృహలక్ష్మీ పథకాలు రాకున్నా ఎమ్మార్పిఎస్ అండగా ఉంటుందని అన్నారు. సీనియర్ నాయకులు పంగ దేవేందర్, పంగ చందు, పంగ శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షుడు పంగ మధూకర్, పుల్యాల ప్రభాకర్, ఉపాధ్యక్షుడు, కార్యకర్తలు పంగ సురేందర్, పురుషోత్తం, చంద్రకాంత్, పంగ స్వామి, పంగ లక్ష్మణ్, పంగ మల్లయ్య, పంగ సిద్ధు, పంగ వెంకటమ్మ, పంగ సుక్కమ్మ, పంగ ఒదమ్మ, పంగ మల్లమ్మచ పంగ స్వప్న, పంగ సరిత, పంగ అంజలి, పంగ లక్ష్మీ, పంగ స్వరూప, పంగ రాజసము, పంగ మంజుల , పంగ రమ్య, పంగ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోవాల్ పోస్టర్‌ల ఆవిష్కరణ



మహముత్తారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ఈనెల 6, 7, 8తేదీలలో హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని కెబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటోటెక్ సంస్థ నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌లను ఆవిష్కరించారు. మంగళవారం మహముత్తారం మండల శాతవాహన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు ఎస్ఐ సుధాకర్ దాసరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు ఎండి గులాం పాషా, ఉపాధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, కోశాధికారి షాజహాన్, కార్యదర్శి నాగరాజు, సభ్యులు నరేష్, శివకుమార్, హరీష్, ప్రశాంత్, శ్యామ్, సతీష్ పాల్గొన్నారు.

# మాపై ఎందుకు ఈ చిన్నచూపు..?



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3 ప్రభాతవార్త :**
కేయులో అప్పటి టీఆర్ఎస్వీ, ఇప్పటి బీఆర్ఎస్వి విభాగాం నేతలు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి ఉద్యమ నేతలు మాట్లాడుతూ చారిత్రాత్మక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అప్పటి ఉద్యమ నేత కేసీఆర్ పిలుపు మేరకు ఉద్యమంలో ముందుండి రాష్ట్రాన్ని సాధించడంలో ఉన్నామని, ఆసమయంలో అనేక కేసులు, లాఠీదెబ్బలు తిన్నామని, జైలుపాలయ్యామని, కానీ వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదేళ్ల చట్టసభల్లో గానీ, నామినేటెడ్ పదవుల్లో గానీ పార్టీ పదవుల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలలో విద్యార్థి ఉద్యమ నేతలకు సముచిత స్థానం కల్పించకపోగా అనేక అవమానాలు ఎదుర్కొంటున్నామని, కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పోరేటర్, జడ్పీటీసీ, ఇతర జిల్లాస్థాయి పదవుల్లోకూడా ఈ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిదులు నిర్లక్ష్యంగా వ్యవహరించి అవకాశం కల్పించలేదన్నారు. కేసీఆర్ని ఆహ్వానించి యాబైవేల మంది విద్యార్థులతో పెద్దఎత్తున సభ నిర్వహించి ఉద్యమ చైతన్యానికి రగిలించిన కేయూ విద్యార్థి ఉద్యమ నేతలకు మొండి చేయి చూపించడం మీకు తగునా అనిప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర అధిష్టానం, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తగున్యాయం చేయాలని డిమాండ చేశారు. లేనిపక్షంలో కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష కంటే ముందు 2009, నవంబరు 23వ తేదీన 50వేల మందితో ఏవిధంగానైనా సభ నిర్వహించామో అదే స్ఫూర్తితో 2023, నవంబరు 23నాడు లక్షమందితో విద్యార్థి యుద్ధబేరి సభ నిర్వహించి మా కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఇన్ని రోజులు ఏ ఎన్నిక వచ్చిన మీ గెలుపులో భాగస్వామ్యం అయిన మమ్ములను మీరు విస్మరించడం సబబేనా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో పాలమాకుల కొమురయ్య, జోరిక రమేష్, మాచర్ల శరత్చంద్ర, కందుకూరి ప్రభాకర్, జెట్టి రాజేందర్, అరూరి రంజిత్, క్రాంతికుమార్, మేడారపు సుధాకర్, కలకొండ అభినాష్, రాజ్ మనోజ్, పిల్లల నాగరాజు, ఆరుట్ల నగేష్, తిరుపతి, మోటె చిరంజీవి, వేముల లక్ష్మణ్, సతీష్, సురేష్, సుమన్, విష్ణువర్ధన్, రాజు, అశోక్, రమేష్నాయక్, ప్రవీణ్, పుణ్ణం చందర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరూరికి నిరసన సెగ

**-ప్రభుత్వ పథకాలు ప్రతి పేద కుటుంబానికి దక్కాలంటూ ఎమ్మెల్యేను నిలదీత**
**-దమ్మన్నపేటలో ఎమ్మెల్యే అరూరి బ్యాక్ నటూ నినదించిన గ్రామస్థులు**



**రాయపర్తి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**
గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే పథకాలు దక్కడం లేదంటూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బిడి రాజిరెడ్డి నేతృత్వంలో గ్రామస్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ను అడ్డుకొని నిరసన సెల పుట్టించారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని తమ్మన్నపేట గ్రామంలో వివిధ పనులకు గ్రామానికి చేరుకోగానే గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఒక్కసారిగా ఎమ్మెల్యే రమేష్ను అడ్డుకొని ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ ఎదురుతిరిగారు. గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయాలని కేవలం అధికార పార్టీకి చెందిన నేతల కుటుంబాలకు ఎలా పంపిణీ చేస్తారని నిలదీశారు. అదేవిధంగా దళిత బంధు, బీసీ బంధు ఎంపికలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు అర్హులకు కాకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దక్కేలా చొరవ చూపి అర్హులైన నిరుపేదలకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిన ఎమ్మెల్యే రమేష్ నేడు మల్లీ ఎన్నికలు సమీపిస్తున్నందునే గ్రామంలో అభివృద్ధి పనుల పేరిట పర్యటించడం జరుగుతుందని ఆరోపణలు గుప్పించారు. ఈ సందర్భంగా గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెవేర్చాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకున్న తరుణంలో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసనకారులను పోలీసులు శాంతింపజేశారు. అనంతరం పోలీసుల బలగాల మధ్య ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించారు.

# కేయూ బంద్ ప్రశాంతం



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3 ప్రభాతవార్త :**
కేయూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో కేయూ అనిన విభాగాల్లో ఉన్న విద్యార్థులు అందరూ యూనివర్శిటీ కాపాడుకుందాం అవినీతి వీసీ రిజిస్ట్రార్లను ప్రభుత్వం బర్తరఫ్ చేయాలి ప్రతిభ గల పీహెచ్డీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ యూనివర్శిటీల నిర్వీర్య కర్త పల్లా రాజేవ్వర్రెడ్డి ఖబడ్దార్ అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు భారీగా ర్యాలీతో కేయూ పరిపాలన భవనం దగ్గర ధర్నా చేశారు యూనివర్శిటీలో ఎగ్జామ్ బ్రాంచ్ పరిపాలన భవనం, ప్రిన్సిపాల్ ఆఫీస్ హాస్టల్స ఆఫీసులలో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బందిని కాపాడుకుందాం యూనివర్శిటీలోని అవినీతి అధికారులను తరిమికొడుదాం అంటూ నినాదాలు చేస్తూ పెద్దమొత్తంలో ఉద్యోగులు కూడా విద్యార్థులకు అండగా స్వచ్ఛందంగా విధులనుంచి బయటకు వచ్చారు. అనంతరం పరిపాలన భవనం ముందు వందలాదిమంది విద్యార్థులు కేయూ వీసీ, రిజిస్ట్రార్లను బర్తరఫ్ చేయాలని, అవినీతిపై సిట్టింగ్ జడ్జి చేత న్యాయవిచారణ చేపట్టాలని దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో కెయు విద్యార్థి జేఏసీ చైర్మన్ తిరుపతి యాదవ్, జాక్ వ్యవస్థాపక సభ్యులు డా.మంద వీరస్వామి, మేడ రంజిత్కుమార్, ఏబీవీపీ కెయు ఇన్చార్జి నిమ్మల రాజేష్, విద్యార్థి సంఘాలు జేఏసీ నేతలు మాచర్ల రాంబాబు, అరెగంటి నాగరాజు, అంకిల్ల శంకర్, ఎండి.పాషా, బొట్ల మనోహర్, మట్టెడ కుమార్, గట్టుప్రశాంత్, జగన్, రమేష్, విజయ్, మంద నరేష్, రాజునాయక్, ప్రసాద్, మనోజ్, కావ్య, స్వప్న, దివ్య,రేష్మ, శ్రీవల్లి, ప్రియ, లత, సంధ్య పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని విధులు బహిష్కరించి నిరసన



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యా లయాలలో పని చేస్తున్న 1445 మంది కాంట్రాక్ట అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని 9వ రోజు మంగళ వారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు తమ విధులను బహిష్కరించి యూని వర్శిటీ పరిపాలన భవనం ముందు టెంట్ వేసుకుని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి తెలంగాణ ఆల్ యూని వర్శిటీ కాంట్రాక్ట అధ్యాపకుల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్కుమార్ లోధ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ నాగయ్య, డాక్టర్ మధుకర్రావు,డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డా.దామెర భిక్షపతి, డాక్టర్ అనిల్కుమార్, మంజుల, డా.కల్పన, రాజన్బాబు, డాక్టర్ మధుశ్రీ డాక్టర్ విజయ్ కుమార్, కిషన్, డా.వీణ, డా.గడ్డంకృష్ణ, డా.బ్రహ్మం, డా.విద్యా సాగర్, మంజుల, వాణిశ్రీ, సురేందర్, ఆర్డి.ప్రసాద్, బ్లేస్సీ ప్రియాంక, డా.సంగీత్కుమార్, శశిధర్, సుజాత, చంద్రశేఖర్, చందులాల్పాల్గొన్నారు.

# నిర్మల్ గౌడ గర్జన సభకు మోకుదెబ్బ నాయకులు

**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**
నిర్మల్ జిల్లా కేంద్రంలో మోకుదెబ్బ గౌడ గర్జన సభకు నర్సంపేట డివిజన్ నుండి 6 మండలాల నుండి మంగళవారం తరలినట్లు మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడఖ తెలిపారు. ఈ సందర్భంగా వాహనాలు శ్రేణిని రమేష్ గౌడ్ ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తూ కుల దమాషా ప్రకారం చట్ట సభలలో అవకాశాల కోసమే సభ ఉద్దేశమన్నారు. ఈ సభలకు తరలిన వారిలో జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్, ముంజూల రాజేందర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గోడిశాల సదానందం గౌడ్తోపాటు జిల్లా, డివిజన్, మండల నాయకులు ఉన్నారు.




# కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల రాస్తారోకో.. ధర్నా



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల అందరిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్సైన్స్ కళాశాల అధ్యాపకులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో, ధర్నా చేయడం వలన వాహనాలు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. ఈ ధర్నా కార్యక్రమంలో డాక్టర్ చిర్రరాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్చేసి వారి కుటుం బాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మాదాసి కనకయ్య పాల్గొని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు మా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ అనేక రోజుల నుంచి వివిధ రూపాలలో నిరసనలు తెలియచేస్తున్నామని కానీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. రేపటినుంచి యూని వర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వ విద్యాలయాలలో నిరవధికంగా చాక్డౌన్/పెన్డౌన్ చేస్తూ వివిధ రూపాలలో నిరసన తెలియచేయడం జరుగుతుందని, ఈ ధర్నా కార్యక్రమంలో డాక్టర్ ఆరూరి సూర్యం, డా.ఎల్.జితేందర్, డా.ఎ.శ్రీలత, డా.టి.శ్రీలక్ష్మి, డా.బి.రమాదేవి, డా.కె.భాగ్యలక్ష్మీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వినియోగదారుల అభిమానాన్ని చూరగొనాలి

**టిఎస్ఎన్పిడిసిఎల్ చైర్మన్ అన్నమనేని గోపాల్రావు**



**హన్మకొండ,ప్రభాతవార్త**
విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ వారి అభి మానాన్ని చూరగొనాలని టిఎస్ఎన్పిడిసిఎల్ చైర్మన్ అన్నమనేని గోపాల రావు అన్నారు. మంగళ వారంహన్మకొండలోని నక్కలగుట్ట విద్యుత్భవన్ కార్పొరేట్ కార్యాలయం నుండి కరీంనగర్లోని నూతనంగా నిర్మించిన సమావేశ మందిరాన్ని ఆన్లైన్ ద్వారా టిఎస్ఎన్పిడిసిఎల్ చైర్మన్ అన్న మనేని గోపాల్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. ఉద్యోగస్తుల సౌకరా ర్యర్థం సమావేశాలు నిర్వహించడానికి శిక్షణలు ఇవ్వడానికిఎంతో దోహదపడుతుందన్నారు. వినియోగదారులకు రైతులకు మెరుగైన నాణ్యమైన సేవలందిస్తూ వారి అభిమానాన్ని చూరగొనాలని సూచించారు. వినియోగదారులకు మరింత సేవలు అందించడానికి నూతన సాంకేతిక పద్ధతులను అవలంభించాలని అప్పుడే సాంకేతికంగా అభివృద్ధి చెందుతామని అన్నారు. కొత్తగా స్టాప్ను పెంచు కున్నామని వారి సేవలను సాధ్యమైనంత వరకు వినియోగదారులకు చేరేందుకు కావలసిన తరీ ్ఫదు అందించాలన్నారు. అప్పుడే వినియోగదారుల దగ్గర సత్సంబంధాలు మెరుగుపరుచుకుంటారని అన్నారు. కార్య క్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వర రావు, డైరెక్టర్లు గణపతి, సంధ్యారాణి, సిజిఎంలు అశోక్ కుమార్, సదర్లాల్, మోహన్రావు, మధుసూదన్, కిషన్, ప్రబాకర్, రాజు చౌహాన్, బీకంసింగ్, ఎస్ఈ సివిల్ అంకూస్, ఈఈ సివిల్ వెంకటేశ్వర్లు, బిఎం శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ రామణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎల్బి పరీక్షలో ముగ్గురు విద్యార్థుల బుక్



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3 ప్రభాతవార్త :**
కేయూలో మూడు సంవత్సరాల ఎల్ఎల్బీ పరీక్షల్లో మంగళవారం ముగ్గురు విద్యార్థులను మాల్ప్రాక్టీస్ కింద బుక్చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ సిహెచ్.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఖమ్మం ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజీ పరీక్షా కేంద్రంలో ఉన్నట్లు వారు తెలిపారు. నేడు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ నరేందర్ ఖమ్మంలోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ముగ్గురు విద్యార్థులను మాల్ప్రాక్టీసు కింద బుక్చేశారు. వీరిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.




## బిఆర్ఎస్ గెలిస్తే అవినీతి కుటుంబ పాలన..

# కాంగ్రెస్ గెలిస్తే స్కాముల కుంభకోణాల పాలన..

**-రేవూరి ప్రకాష్ రెడ్డి**

**నర్సంపేట. అక్టోబర్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే అవినీతి కుటుంబ పాలన, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే స్కాముల కుంభకోణాలతో రాష్ట్రం భ్రష్టు పట్టిపోతుందని సుభిక్షమైన పాలన అవినీతి రహిత పాలన కావాలంటే ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపికి మద్దతు పలకాలని నర్సంపేట మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. కేంద్రంలో మళ్లీ అధికారంలోకి రాబోయేది నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వమేనని రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే 5 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ చేయూత లేకపోతే రాష్ట్రం సంక్షోభంలో కూరుకపోవడం ఖాయమని కావున ప్రజలు ఆలోచించి బిజెపికి మద్దతు పలకాలని రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట రూరల్ మండలం రామారం గ్రామానికి చెందిన జినుకుల హరికృష్ణ, భూసాని సాంబయ్య, జినుకుల కమలాకర్, బల్లాల మోహన్, జినుకుల రాజు నర్సంపేట మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరియు వివిధ సంక్షేమ పథకాలకు రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేక ప్రభుత్వ ఉదోయగులకు జీతాలు కూడా సమయానికి అందించలేని పరిస్థితిలో ఉన్న తెలంగాణ భవిష్యత్తును కాపాడుకోవాలంటే కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అవసరమని అందుకు డబుల్



ఇంజన్ సర్కార్ అయితేనే తెలంగాణ పరిపాలన మళ్లీ గాడిలో పడుతుందని అందుకోసం ప్రజలు కేసీఆర్‌నుగద్దె దించి బిజెపికి మద్దతు పలకాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ధూపటి ఆనంద్, మండల ఇన్చార్జి ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి కట్కూరి దామోదర్ రెడ్డి, శక్తి కేంద్ర ఇంన్చార్జులు భూసాని సుదర్శన్, బండారి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి**

**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక నల్లచట్టాల రద్దు సందర్భంగా రైతాంగానికి పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన వ్రాత పూర్వక హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా వామపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట అమవీరుల స్థూపం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను తహనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన నిరస కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అక్కపెళ్ళి రమేష్, న్యూ డెమోక్రసీ



డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకెఎఫ్ రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య మాట్లాడుతూ రైతు వ్యతిరేక నల్లచట్టాల రద్దు సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్లో తీసుకువస్తామని వ్రాత పూర్వక హామీ ఇచ్చి సంవత్సరం అరు నెలలు కావస్తున్న ఇప్పటివరకు కాలేదని, ఈ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ముచట్టాలను దొడ్డి దారిన అమలు చేస్తున్నారని అన్నారు. రైతు ఉద్యమం సందర్భంగా రైతు నాయకులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని, రైతుల చావుకు కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను కేంద్ర కేబినెట్ నుండి భర్తరఫ్ చేయాలని, రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా నాయకులు ముంజూల సాయిలు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అనంతగిరి రవి, నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఫరీధ, విజయ, నాగమణి, అనీల్, ఎస్ బాబు, విలియం, లక్ష్మి, ఏఐటియుసి నాయకులు జి మునేశ్వర్, ఎం.గోవర్ధన్, సతీష్, ఏఐకెఎంఎస్ నాయకులు జి క్రిష్ణ, గుర్రం అజయ్, ఆకుల వెంకట స్వామి, బోగి సారంగపాణి, దండు చిన్న సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్గ సామాజిక ఉద్యమాలు నిర్మిద్దాం

**-బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బిఎల్ఎఫ్) డివిజన్ కన్వీనర్ వంగల రాగసుద**



**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

పాలకుల విధానాలతో దోపిడికి గురవుతున్న అట్టడుగు వర్గాలను సామాజిక శక్తులను కలిపి ఐక్య ఉద్యమాలకు సిద్ధం చేయాలని బిఎల్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ వంగల రాగసుధ అన్నారు. మంగళవారం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం అల్లిసాబ్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వంగల రాగసుధ మాట్లాడుతూ నూటికి 93 శాతంంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ, సామాజిక తరగతులు పాలకుల విధానాల మూలంగా వివక్షకు గురౌవుతూ, సంపదలు చట్టసభల్లో జనాభాకు అనుగుణంగా తమ వాటాలని కోల్పోతున్నారని అగ్రవర్ణాల ఆధిపత్యం పెట్టుబడిదారుల దోపిడికి గురవుతున్నారని ఈ క్రమంలో బీసీ జన గణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్న పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రజలను మభ్యపెట్టే విధంగా అధికారంలో ఉండి ఒకరిపై ఒకరు ఆరోపణలు ఆందోళనలు చేసుకుంటూ గందరగోళం సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు అని అలాంటి పరిస్థితుల్లో ప్రజలందరినీ చైతన్యం పరుస్తూ లాల్ నీల్ ఐక్యతతో ముందుకు సాగుతూ బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి రాజాసాభెబ్, బిఎల్ఎఫ్ డివిజన్ కమిటీ సభ్యులు మార్త నాగరాజు, నాగెల్లి కొమురయ్య, నాగెల్లి భాస్కర్, దామ సాంబయ్యచ బుడుమే సురేందర్, గీసుపాక కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో, దైవానుగ్రహంతో నర్సంపేటలో గెలుస్తున్నా

**-మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి**

**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



ప్రజల ఆశీర్వాదం తో, దైవానుగ్రహంతో నర్సంపేటలో గెలుస్తున్నా అని మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గెలుపే లక్ష్యంగా బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముందుకు వెళుతు న్నారు. ఇందులో భాగంగా పార్టీ ఎన్నికల కమిటీతో మంగళవారం భేటీ అయ్యారు. తనకు ప్రజల ఆశీర్వాదం ఉందని అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన తనను ప్రజలు గెలిపిస్తారని నమ్మకం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సారి ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తారని నమ్మకం తనకు ఉంద న్నారు. పార్టీ ఎన్నికల కమిటీ ఈ రెండు నెలలు శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తే గెలుపు సాధ్యమని అన్నారు. బంగారు తెలంగాణ చేసా ్తమంటూ అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. కేసీఆర్ పాలనలో భంగపడిన ప్రజానీకం బిజెపి వైపు చూస్తోందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపితోనే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని చెప్పారు. అవినీతి మయమైన కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అభివృద్ధి ఎజెండాగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ ఎన్నికల కమిటీ కష్టపడి పని చేసి, అధికార బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు.

## ఆర్థిక అభివృద్ధిలో మహిళలు పోటీ పడాలి

**చెన్నారవుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



పొదుపులతో పాటు పొందిన రుణాలు సకాలంలో చెల్లిస్తూ ఆర్థిక అభి వృద్ధిలో పోటీ పడాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ కే.వీరమల్లు అన్నారు. మండలంలో ఆశాజ్యోతి మండల సమైక్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్న తీరును రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ పరిశీల నిమిత్తం మంగళవారం సందర్శించారు. ఇందులో భాగంగా చెన్నారావుపేట, తిమ్మ రాయపహాడ్ గ్రామాలలో మహిళలు ఆర్థిక అభివృద్ధి యూనిట్లను పరిశీలి ంచారు. అనంతరం మాట్లాడుతూ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలలో మహిళలు పోటీపడి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రతి అప్పు ఆదాయానికి మార్గం కావాలని, ప్రాజెక్టు లక్ష్యానికి ఇక్కడ మహిళలు పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తున్నారని, బ్యాంకు లింకేజీలు, స్త్రీ నిధి, గ్రామ రుణాలు, అంతర్గత సంఘ రుణాలు మొదలగు వివిధ అప్పుల ద్వారా మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఫోర్టల్లో ఎంటర్ చేసిన యూనిట్లలో రాష్ట్ర స్థాయిలోనే స్క్రూటీని చేసి కొన్ని యూనిట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు మహిళా అభివృద్ధి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ గొట్ట శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని, మండల ప్రాజెక్టు మేనేజర్ ఈశ్వర్, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు ఓరుగంటి కట్టయ్య, మంజుల, వివోఏలు ఆమని, కోమల, సుధ, మంజుల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పథకం పనులు వేగవంతం చేయాలి

**దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనులు వేగవంతం చేయాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాంలో ప్రజలు వలస లు పోకుండా ఉపాధి హామి పథకంలో కూలీలుగా పనులు చేయా లన్నారు. జాబ్ కార్డు ఉన్నవారు ఉపాధి హామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. ప్రతి రోజు ఉపాధి హామి పథకంలో 25 మంది కూలీలుగా పనులు చేయాలన్నారు. ఎంపికైనా గృహలక్ష్మి లబ్ధిదారులు పనులు వేగవంతం చేయాలన్నారు. ఏపిఓ శ్రీనివాస్, ఏఈఓ సురేష్, సాంబమూర్తి, పంచాయతీ కార్యదర్శిలు వైనాల రాజు, రాజేంద్ర ప్రసాద్, శివకుమార్, అనిల్, దిలీప్ కుమార్, రమేష్, ప్రవీణ్ కుమార్, ప్రదిప్, రఘుపతి, సతీష్, నరేష్, వినోద్ కుమార్, ఎస్కే యాస్మిన్, ఎండి రజియా, సునీత, స్రవంతి, కావ్య, రాజశేఖర్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉపాధ్యాయుల నిరసన

**చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మధ్యంతర భృతి పై ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం పట్ల ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు తమ నిర్ణయం వ్యక్తం చేస్తున్నాయి. ఉద్యోగులకు సంబంధించిన ఐఆర్ కేవలం 5 శాతం ప్రకటిస్తూ జీవో జారీ చేయడానికి వ్యతిరేకిస్తున్నారు. ఈ మేరకు నిరసన కార్యక్రమములో భాగంగా మంగళవారం అన్ని పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏక పక్షంగా కేవలం 5 శాతం మధ్యంతర భృతి ప్రకటించటాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అతి తక్కుత ఐఆర్ ప్రకటనను నిరసిస్తూ, పెండింగ్‌లో ఉన్న డిఏలు, పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు(యుయుస్పసి) భాగస్వామ్య సంఘాల సభ్యు లైన డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోత్ భద్రయ్య, కార్యవర్గ ఉపాధ్యాయులు యాకయ్య, కొమురయ్య, రవి, ఉమా శంకర్, కట్ట స్వామి, వెంకటయ్య, మంజుల, ఝాన్సీ, రోజా, రాణి, సాంబయ్య, వీరన్న, నర్సయ్య తదితరులు స్వచ్ఛందంగా నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు.

# ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బ్రతుకమ్మ

**స్పోర్ట్స్ కిట్లను యువత వినియోగించుకోవాలి**

**ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి**

**ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**



**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
ఆడ పడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ అని, స్పోర్ట్స్ కిట్‌లను యువత వినియోగించుకోవాలని ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. ములుగు ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన బ్రతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో డిపిఓ వెంకయ్యతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్రతుకమ్మ వేడుకలను సంబరంగా నిర్వహించుకునేందుకు జిల్లాలోని మహిళలు అందరికి చీరలు మంజూరీ అయ్యాయని, ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో దేవుడిని పూజించే ఘన చరిత్ర మన తెలంగాణ రాష్ట్రానికి ఉందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో బతుకమ్మను జరుపుకోవడం గొప్ప విషయమని, గ్రామపంచాయతీలకు అందించే స్పోర్ట్స్ కిట్‌లను యువత సద్వినియోగం చేసుకోవాలని నాగజ్యోతి కోరారు. ఈ స్పోర్ట్స్ కిట్లను వినియోగించుకోవడం వలన శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం జరుగుతుందని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, డీఆర్డీఏ పీడీ నాగ పద్మజ, డిపిఓ వెంకయ్య, డిఎల్‌పిఓ స్వరూప రాణి, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# మోడీ గిరిజన యూనివర్సిటీ ప్రకటనను స్వాగతిస్తున్నాం

**ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు**

**పోరిక ఈశ్వర్ సింగ్**



**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు ప్రకటన సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డు ఉద్యోగుల భవనంలో లంబాడీ హక్కుల పోరాట సమితి కార్యవర్గం సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు రూ. 900 కోట్లు నిధులు కేటాయించడం హర్శణీయమని ఆయన అన్నారు. గిరిజన యూనివర్సిటీలో గిరిజనులకు ఎంత శాతం రిజర్వేషన్ ఇస్తారో హెచ్‌ఆర్డీ మంత్రి విద్యాశాఖ ద్వారా తెలియజేయాలని, ఈ సంవత్సరం నుండే నిర్మాణం చేపట్టి అడ్మిషన్‌లు చేపట్టాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎంపీగా పనిచేసిన ప్రొ. అజ్మీర సీతారాం నాయక్ యూనివర్సిటీ ఏర్పాటులో పార్లమెంట్ లో లేవనెత్తారని, అలాగే రామప్పకు యునెస్కో గుర్తింపు రావడానికి, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ రావడానికి, తండాలను, గూడాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడానికి, పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వడానికి కృషి చేయడం జరిగిందని ఈశ్వర్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎసబోయిన సాంబయ్య యాదవ్, కేయూసి పీహెచ్‌డీ రీసెర్చ్ స్కాలర్ భూక్య రమేష్ నాయక్, సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు కోరె రవీందర్, ముద్దునూరి తండా సర్పంచ్ తిరుపతి నాయక్, ములుగు నియోజకవర్గ అధ్యక్షులు పోరిక శ్యామల్ నాయక్, ముస్లిం న్యాయవేదిక జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్, శ్రీనగర్ సర్పంచ్ శ్యామల్ నాయక్, నెక్కొండ మండల బాధ్యులు గుగులోతు భౌసింగ్ నాయక్, అజ్మీర రాజు, దేవిలాల్, అనిల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు ఇచ్చిన తర్వాతనే బదిలీలు చేపట్టాలి

**మధ్యంతర భృతి 20 శాతం ప్రకటించాలి**

**ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్**

**ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్**





**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చిన తర్వాతనే బదిలీలు చేపట్టాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోర్టులో ఉన్న కేసులను ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరింపజేసి ఎస్‌జీటీలకు పదోన్నతుల కల్పించాలని వారు తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ బాధ్యత కోసం టెట్ అర్హత పొందడానికి మూడు సంవత్సరాల సమయం ఇవ్వాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంత భృతి 5 శాతం ఇవ్వడం ఏంటనీ, కనీసం 20 శాతం ప్రకటించాలని వారు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు.

## బూర్గుపేట కాంగ్రేస్ గ్రామ కమిటీ ఎంపిక

**కాంగ్రేస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలి**

**బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి**



**వెంకటాపూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. మండలంలోని బూర్గుపేట గ్రామ కమిటీ ఎంపిక వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. అధ్యక్షునిగా పోల్సాని భీంరావు, ఉపాధ్యక్షులుగా కోట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సూర్యనేని తిరుపతి రావు, ఎక్కిటి దిలీప్ రెడ్డి, కార్యదర్శి గంధం కేశవులు, కోశాధికారి డోలి రాజు, డైరెక్టర్లుగా పెరుమాండ్ల సుధాకర్, సహాయ డైరెక్టర్‌గా ఈర్ల కవిరాజు, జంగ సంతోష్, మేకల సదయ్యలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీతో దేశం, రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆయన తెలిపారు.

# ములుగు వార్త

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని**

**జిల్లా స్థాయి క్రీడోత్సవాలలో జెడ్పికో ఆప్షన్ సభ్యురాలు వలియాబి**



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**
స్థానిక జెడ్పి హెచ్‌ఎస్ క్రీడా మైదానంలో 67వ జిల్లా స్థాయి పాంశాలల క్రీడోత్సవాలు 2023 -24 మంగళవారం ప్రారంభవయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం హాజరై జ్యోతి ప్రజ్వళన చేసిన క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. ఖో ఖో, కబడ్డి, వాలీబాల్ అండర్ 14, 17 విభాగాలలో జిల్లా లోని 9 మండలాల నుండి సుమారు 1600 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డి అండర్ 14 , 17 విభాగలలో బాలికల పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎవో బాదం సుదర్శన్ రెడ్డి, డిసిఈబి సెక్రటరీ విజయమ్మ, ప్రధానోపాధ్యాయులు వర ప్రసాద్, మల్లయ్య, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ మధన్ మోహన్, పీడీలు వెంకన్న, శ్రీనివాస్, ఆదినారాయణ, పీఈటీలు స్వరూప, రమేష్, పాల్‌రాజ్, రవి, మల్లయ్య, వేణు, లక్ష్మన్న, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, ఉపాధ్యాయులపై చిన్నచూపేలా.. ?

**ఐఆర్ 5 శాతం ప్రకటించడం దారుణం**

**కనీసం 20 శాతం ఇచ్చి పెండింగ్ డీఏలివ్వాలి**

**టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్**

**టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గుగులోతు రాందేవ్**

**వెంకటాపూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
ఉద్యోగ ఉపాధ్యాయులపై ప్రభుత్వానికి చిన్నచూపెందుకని తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట ఉన్నత పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మధ్యంతర భృతిని నిరసిస్తు పాఠశాల ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల మూడు డిఏలు పెండింగ్‌లో ఉండగా అవి ఇవ్వకపోగా పీర్సీ కమిటీ వేసి, ఐఆర్ 5 శాతం ప్రకటించడం పట్ల ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గుగులోతు రాందేవ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బండి సురేష్, బాను ప్రకాశ్, శ్రావణ్, ఝాన్సీ, సందీప్, తన్వీర్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# మైలారం గుట్ట భూములను గ్రామ అభివృద్ధికి కేటాయించాలి

*గణపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని మైలారం గ్రామ సమీపంలోని గుట్ట సమీప భూములను మైలారం గ్రామ అభివృద్ధికి కేటాయించాలని గ్రామంలోని యువకులు, ప్రజలు భూపాలపల్లి జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. మైలారం గుట్ట శివారు సర్వే నంబర్ 204,205, 205/1/2/3 సర్వే నెంబర్‌లో గల భూములలో రోడ్డు నిర్మాణం కోసం భూమికి చదును చేస్తున్న క్రమంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాలు బయటపడడం జరిగిందని, దీనికి సమీపంలోను మల్లన్న, నల్ల పోచమ్మ, నాగులమ్మ, హనుమాన్ దేవతలకు నిత్య పూజలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. హిందువుల మనోభావాలను అర్థం చేసుకొని వెలిసిన దేవతామూర్తులకు 4ఎకరాల భూమిని



గ్రామస్థులకు ఆలయ నిర్మాణానికి కేటా యించాలని తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదలకు 205/1సర్వే నెంబర్‌లలో సంబం ధించిన గుట్టపై ప్రభుత్వ భూమి ఉన్నందున గ్రామంలోని నిరుపేదలైన కుటుం బానికి 2గుంటల ఇంటి స్థలాన్ని మంజూరు చేయా లని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని నిరుద్యోగ యువతకు స్మాల్ స్కిల్ డెవలప్మెంట్ కింద ఉపాధి పొ ందేందుకు యూనిట్ ఏర్పాటు కొరకు ఎకరం భూమిని కేటా యించాలని, ప్రభుత్వ భూములలో చిన్న తరహా పరిశ్రమలకు స్థలం కేటా యిస్తే గ్రామస్థులు ఉపాధి పొందడంతో పాటు ఉపాధి దొరుకు తుందని తెలిపారు. డైరీ ఫామ్, పేపర్ ప్లేట్స్, గొర్రెల పెంపకం, మినరల్ వాటర్ ప్లాంట్ తదితర యూనిట్లు నెలకొల్పి ఉపాధి పొందుతారని తెలిపారు. ఈకార్య క్రమంలో గ్రామస్థులు మారగాని చందు, ముత్యాల రాజయ్య, పబ్బ ప్రశాంత్, దౌడు రమేష్, అయిత నరేష్, గునిగంటి నరేష్, ప్రవీణ్, ముకులోతు సుమన్, అనుముల రవీందం పాల్గొన్నారు.

## గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### -హాజరైన ఏఐసిసి మహిళ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క

*గణపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



గణపురం మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగగా ముఖ్య అతిధిగా ఏఐసిసి మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి వ్యక్తుల పేర్లు గుండు సుగుణ, ఎర్రయ్య, హనుమంతు, స్వామి, యశోధతో పాటు సుమారు వంద మందికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో వారివెంట టిపిసిసి సభ్యులు, ములుగు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లాడి రాంరెడ్డి, మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, జిల్లా నాయకులు దూడపాక శంకర్, ఎర్రబెల్లి రామేశ్వర రావు, మామిడి సర్వేషం, సారయ్య, దాసరి లక్ష్మయ్య, సుంకరి సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, మల్లేష్, సంపత్, పసుల రంజిత్, పీట్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కుమార్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు పీట్ల రంజిత్, ఎస్టీసెల్ మండల కార్యదర్శి మేకల పూర్ణచందర్, ప్రభాకర్ రెడ్డి, కొడారి రవి, ఎలుకపెల్లి రమేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగ క్రీడాకారిణికి ఎమ్మెల్యే అండ

*మహబూబాబాద్, అక్టోబర్03, ప్రభాతవార్త*



దివ్యాంగ క్రీడాకారిణికి మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అండగా నిలబడ్డాడు. మంగళ వారం క్యాంపు కార్యాలయంలో దివ్యాంగ క్రీడాకారిణికి న్యూమోడల్ జర్మని రైట్‌లెగ్ అమరిక చికిత్సకు తన సిడిఎఫ్ ఫండ్ నుండి రూ.2.60లక్షల చెక్కును అందజేశారు. వివరాల్లోకి వెళితే.. జిల్లాలోని గూడూరు మండలకేంద్రానికి చెందిన దయ్యాల భాగ్య రాష్ట్ర, జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్యారా దివ్యాంగుల సిట్టింగ్ బాలిబాల్ కెప్టెన్‌గా ఎన్నో క్రీడల్లో పాల్గొంది. ఆమెకు కుడి కాలు లేదు. విషయాన్ని ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు వివరించగా ఎమ్మెల్యే సహృదయంతో స్పందించి ఆమె చికిత్స నిమిత్తం ఫండ్ అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ క్రీడాకారిణి భాగ్య మాట్లాడుతూ.. ఇచ్చిన నిధులతో త్వరలో రోబోటిక్ హాస్పిటల్‌లో చికిత్స చేసుకొని నా జీవిత లక్ష్యాన్ని సాధిస్తానని తన జీవిత కొరికను తీర్చిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు నా కుటుంబం మొత్తం రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బస్టాండ్ స్థలాన్ని పరిశీలించిన అధికారులు

### హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

*మంగపేట అక్టోబర్3, ప్రభాతవార్త*



మంగపేట మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటు కొరకు రూపాయలు 51లక్షలు మంజూరు చేస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. ఈమేరకు మంగళ వారం బస్టాండ్ స్థలాన్ని పరిశీ లించారు. స్థలం సేకరణ ప్రారం భించారు. దీనితో అనేక సంవత్స రాలుగా మండల ప్రజల చిరకాల కోరిక నేరవేరినట్లైంది. మంగపేట మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే అయితే మంగళవారం బస్టాండ్ నిర్మాణం కోసం రూపాయలు 51లక్షలు కెటాయించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగపేట మండల ప్రజల కోరిక ఎట్టకేలకు నెరవేరినట్లైంది.

## బ్రిడ్జి నిర్మాణానికి నేడు శంకుస్థాపన

*చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

చెన్నారావుపేట మండల కేంద్ర శివారులో పాకాల వాగుపై బ్రిడ్జి కం చెక్ డ్యాం నిర్మాణ పనులకు నేడు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం వట్టే వాగు ప్రాంతాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 18.70 కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో రెండు మండలాల ప్రజల, రైతుల చిరకాల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి కార్యకర్తలు రైతులు అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. అనంతరం చెన్నారావుపేట రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులకు నష్టపరిహారం(ఇన్పుట్ సబ్సీడీ) చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, ఆర్‌బిఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాసఖ, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, మురహరి రవి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, సర్పంచ్ కుండె మల్లయ్య, ఎంపిటిసి దారావతు శ్రీను, కొండవీటి ప్రదీప్, ఆంగోతు వీరాసింగ్ తదితరులు పాల్గొన్నారు.



## సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధుసూధన్

*చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం అధికారి మధుసూధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల పాఠశాల, సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నీరు నిలువకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పాఠశాల చుట్టూ ఎప్పటికప్పుడు దోమల మందు పిచికారి చేయించా లని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాల న్నారు. దోమల నివాసాలు లేకుండా టైర్లు, చెత్త కుండీలు, వాడకంలో లేని ప్రతి వస్తువును వెంటనే బయటకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నంద, హెల్త్ సూపర్‌వైజర్ రామెల్, సిబ్బంది శివాజీ, సారియ, సురేందర్, పుష్ప, పాఠశాల హెచ్ఎం కర్ణకర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సిఎం కేసీఆర్

### -ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్03, ప్రభాతవార్త*



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సిఎం కేసీఆర్ అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మాధవపురం, ఇస్లావత్‌తండా గ్రామంలో మేగ్యతండా నుండి మాధవపురం వరకు బి.టి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ హయాంలో తండాలకు, గ్రామాల రోడ్లకు మహర్ధశ పట్టిందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా తండాలను గ్రామపంచాయతీలుగా చేసి నిధులు కేటాయించారన్నారు. సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లూనావత్ ప్రియాంక, నాయిని రంజిత్, తేళ్ల శ్రీను, అశోక్, సుదగాని మురళి, నర్సింగ్ వెంకన్న, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా అమ్మితే చట్టపరమైన చర్యలు

*దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

గుడంబా అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ పరమేష్ అన్నారు. మంగళవారం దుగ్గొండి పోలీస్‌ల ఆధ్వర్యంలో చంద్రయ్యపల్లి గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన గుగులోతు బుడ్డ నాయక్ 40 లీటర్ల గుడంబాతో సహా దొరికినాడు అన్నారు. గుడంబాను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడంబా అమ్మనా విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్య క్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



# కేటీఆర్ పర్యటన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

హన్మకొండ,ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్,హన మ్మకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రార ంభోత్స వాలతో పాటు శంకుస్థాపనలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 6వ తేదీన పర్యటించనున్నారు.ఈ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట ్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి రంగనాథ్ సంబంధిత పోలీస్ అధికారులతో క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీ లించారు. ముందుగా మదా ్యహ ్నం కాకతీయ వైద్య కళాశాల నందు ఏర్పాటు చేస్తున్న హెలి పా ్యడ్ నిర్మాణంతో పాటు భద్రతపరంగా తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులతో సీపీ చర్చించారు.అనంతరం రంగంపేటలో నూత నంగా పోలీస్ భరోసా కేంద్రం భవనంతో పాటు లబ్దిదారులతో చింటల్ప్రాంతంలో నిర్వహించ బడే బహిరంగ ప్రదేశాన్ని పోలీస్ కమిష నర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సంద



ర్శించే సమయంలో అధికారుల క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లతో పాటు అధికారులు నిర్వర్తించాల్సిన విధులపై సీపీ అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యంగా బహిరంగ సభ ప్రాంగణం వద్ద చేపట్టాల్సిన బందోబస్తు వాహన పార్కింగ్ మంత్రి సభాస్థలికి చేరుకునేందుకు ప్రయాణించే మార్గాల్లో పోలీస్ బందోబస్తు అలాగే సభాస్థలికి ప్రజలు ఏఏ మార్గాల నుండి చేరుకోవాల్సి వుంటుందనే మొదలైన అంశాలపై సీపీ అధికారులతో చర్చించారు.సమీక్షలో క్రైమ్స్ డిసిపి దాసరి మురళీదర్,సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి, అదనపు డిసిపిసంజీవ్, సురేష్ కుమార్, వరంగల్ ట్రాఫిక్ క్రైమ్స్ ఏసిపిలు వెంకన్న,శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## కడియంను కలిసిన మండల నాయకులు

వేలేరు అక్టోబర్ 03 ప్రభాతవార్త:



భారత రాష్ట్ర సమితి పార్టీ మండల నాయకులు మంగళవారం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థిగా కడియం శ్రీహరిని ప్రకటించి నందుకు సీఎం కేసీఆర్కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ హై కమాండ్ కు కట్టుబడి ఉండి ఎంఎల్ఏ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మరిజె నరసింగరావు, వైసీపీ అంగోతు సంపత్, మల్కి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కీర్తి వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు జానీ, జోడుమంతల రమేష్, జోడుముంతల కిరణ్, మురావత్ సాంబరాజు, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఓటర్లు కార్యకార్తలు నా బలం బలగం

### పలు గ్రామాలకు బీటీ రోడ్లుకు శంకుస్థాపన : ఎమ్మెల్యే సతీష్కుమార్

ఎల్కతుర్తి,ప్రభాతవార్త



ఓటర్లు కార్యకర్తలలే నా బలం బలగమని ఎమ్మెల్యే సతీష్కుమార్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కేశపూర్ నుండి తిమ్మాపూర్ గుంటూరుపల్లి వరకు రూ.1కోటి 20లక్షలతో రామకృష్ణపూర్ వరకు బీటీరోడ్డుకు శంకుస్థాపన చేశారు.అలాగే కేశపూర్ నుండి అంబల రహదారికి బీటీ రోడ్డు వంతెనకు భూమి పూజ చేశారు.కేశపూర్లో పల్లె దావాఖాన,గౌడ్ సంఘ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమె ్మల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రజలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చేసి ప్రజలు మళ్లీ గెలిపిస్తారని అన్నారు.ప్రజలే నా బలం ఓటర్లే నా బలగమని అన్నారు.కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మారపల్లి సుదీర్కుమార్, ఎంపీపీ మేకల స్వప్న,సర్పంచి ఈర కృష్ణ వేణి మహేందర్,వైస్ ఎపీపీ తంగేడ నగేష్,సొసైటీ బ్యాంక్ చైర్మన్ రవీందర్గౌడ్,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు భూర్గుల రామారావు,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కాడారి రాజు,రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ రవీందర్రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మయ్యగౌడ్, యూత్ నాయకులు ఈర కమలాకర్, సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన అంగన్వాడీ టీచర్లు

ఎల్కతుర్తి,ప్రభాతవార్త



మండల కేంద్రంలో అంగన్వాడీలా సమస్యల కోసం స్తానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ను విన్న వించి అడ్డగించి సమస్య లను పరిష్కరించాలని అంగ న్వాడీ టీచర్లు ఎమ్మె ల్యేకు వినతిపత్రం అందించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా గత 20రోజులుగా సమ్మె చేస్తున్నామని ప్రభుత్వం పట్టించుకోవడం లేదనితెలిపారు.ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్ర మాలకు వెళ్తున్న క్రమంలో డిమాండ్లను తెలియజేసి వినతి పత్రం అందించారు. కార ్యక్రమంలో అధ్యక్షులు రమాదేవి,శోభరాణి, అన్నపూర్ణ, విజయలలిత, ప్రేమలత,సరోజన,ఉమాదేవి పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఆరోగ్య భవిష్యత్తుకు పునాది

### విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలి

### ప్రస్తుత జీవన విధానానికి క్రీడలు ఎంతో ఉపయోగం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

వరంగల్ అక్టోబర్ 03 ప్రభాతవార్త:

క్రీడలు ఎదిగే విద్యార్థులకు మానసిక ఆరోగ్యంతో పాటు భవిష్యత్తుకు పునాది అవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటేస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. మంగళవారం శంబునిపేట ప్రభుత్వం పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడల పోటీలను ప్రారంభించి విద్యార్థులను ప్రోత్స హించారు. ఈ సందర్బంగా కుసుమ సతీష్ బాబు మట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలవైపు ప్రత్సా హకాలు అందించాలని అన్నారు. అప్పుడే పిల్లలకు మానసిక ఉల్లాసంతో పాటు శరీర ఆకృతి ఆరోగ్యం అందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. క్రీడల విభాగంలో ప్రభుత్వం ఉద్యోగాల్లో అవకాశాలు అందివచ్చే అవకాశాలు ఉంటాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందని వారి భవిష్యత్తును సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. విద్యార్థులు క్రీడాలతో పాటు చదువుపై ధ్యాస పెట్టాలని అప్పుడే జీవితంలో ఎంచుకున్న గమ్యాలను చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, కడారి రవి, అరుపుల రవి, పాఘశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

### రఘునాయకుల శ్రీధర్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి

వేలేరు అక్టోబర్ 03 ప్రభాతవార్త:



మృతుని కుటుంబానికి అండగా ఉంటామని గ్రామ ఉపసర్పంచ్ రఘునాయకుల శ్రీధర్ రెడ్డి, ప్రమోద్ రెడ్డిలు అన్నారు. మండలంలోని పీచర గ్రామంలో జేరుపోతుల దేవయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పీచర ఉపసర్పంచ్ రఘునాయకుల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు రఘునాయకుల ప్రమోద్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆయన మృతికి గల కారణాల, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసు కున్నారు. సాయంగా 50 కేజీల బియ్యం అందజేసి, మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కడియం యువసేన యూత్ అధ్యక్షులు గుడికందుల రాకేష్, ఉప్పల శ్రీధర్, శ్రవణ్, దామెర నరేష్, కొయ్యడ రాజమౌళి, బండ్ల రాకేష్, పూర్ణచందర్, రాకేష్ రెడ్డి, ప్రణయ్ రెడ్డి, రాజశేఖర్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాపాస్ బుక్ పోయిందని పోలీస్ స్టేషన్లో బాధితుని ఫిర్యాదు

వేలేరు అక్టోబర్ 03 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన తన వ్యవసాయ పట్టా పాస్ బుక్ ఇటీవల పోవడంతో బాధితుడు మురావత్ రాజు మంగళ వారం పోలీసులను ఆశ్రయి ంచాడు. బాధితుని వివరాల ప్రకారం మండలంలోని లోక్యతండ గ్రామానికి చెందిన మురావత్ రాజు తండ్రి బక్ష యొక్క పట్టా పాస్ పుస్తకం పోయిందని అన్నారు. మండల కేంద్రం నుండి స్వగ్రామానికి వస్తూ వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో చేజారిపోయిందని, వెంటనే స్థానిక ఎమ్మార్వో తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం అందించిన 1467 ఖాతా నెంబర్ గల పాస్ పుస్తకాన్ని నిలిపివేసి నూతన పాస్ బుక్ ను అందించగలరని పత్రికముఖంగా కోరడం జరిగుతుందన్నారు.

## 6న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రారంభం

### రూ.7.5కోట్ల నిధులతో నిర్మాణం పూర్తి

హన్మకొండ,ప్రభాతవార్త



హన్మకొండ జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో ఆదునిక వసతులతో రూ.7.5 కోట్ల నిధులతో నిర్మించినట్లు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ తెలిపారు. జిల్లాఆర్ అండ్ బి ఉన్నతాధి కారులతో మంగళవారం సాయంత్రం పరిశీలించారు.ఈ నెల 6న మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఆర్ అండ్ బి గెస్టహౌస్ను మంత్రి ప్రారంభించనున్నట్లు తెలిపారు.జి ప్లస్ మూడు అంతస్తులతో ఆధునిక వసతులతో నిర్మించినట్లు వివరించారు.కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు తదితరులు ఉన్నారు

# జనగామ వార్త

# మంత్రి సమక్షంలో భారీగా చేరికలు

దేవరుప్పుల, అక్టోబరు 3 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికిచెందిన బీఆర్ఎస్‌జిల్లా యువ నాయకులు కోతి ప్రవీణ్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కోలుకొండ గ్రామానికిచెందిన టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడూరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొడగాని కుమారస్వామి, కార్యదర్శి చీకట్ల ఎల్లయ్య, కోశాధికారి కుమారస్వామి, దామెర శంకర్, రచ్చ శ్రవణ్‌కుమార్, రచ్చ రామానుజం, సమాల చిన్నవెంకయ్య, చిన్నకుమార్, గనుపాక పరుశరాములు, శ్రీనివాస్, ప్రశాంత్‌లతోపాటు 30మంది రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి పార్టీకండువా కప్పి ఆహ్వానించారు.



అనంతరం మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్‌పార్టీ చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కుర్నాల రవి, గ్రామపార్టీ అధ్యక్షుడు గనుపాక ఎల్లేష్, మాజీ గ్రామపార్టీ అధ్యక్షుడు యాకస్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు, ఇంద్రస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

దేవరుప్పుల, అక్టోబరు 3 ప్రభాతవార్త :



మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికిచెందిన చింత ముత్తయ్య మృతిచెందగా మంత్రి దయాకర్‌రావు ఆదేశానుసారం ముత్తయ్య భౌతికదేహాన్ని జడ్పటీసీ పల్లా భార్గవి సుందర్‌రామిరెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, గ్రామపార్టీ అధ్యక్షుడు ఎలబోయిన గిరి యాదవ్, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి మహేష్, సర్పంచ్ బిల్ల అంజమ్మ, యాదవరెడ్డి,ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, మాజీసర్పంచ్ చింత సోమయ్య, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

బచ్చన్నపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని బచ్చన్నపేట ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు అన్నారు. మంగళవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో నారాయణపురం, మన్‌సాన్‌పల్లి గ్రామాలలో అభివృద్ధి పనుల్లో భాగంగా నారాయణపురం పాఠశాలలో అదనపు గది, అంగన్‌వాడీ గదులకు రూ.6.50లక్షల ఎంపీపీ నిధుల నుంచి, మన్సాన్ పల్లి పాఠశాలకు కాంపౌండ్ వాల్, అదనపు గది నిర్మాణానికి రూ.6.88లక్షలు నిధులు ఎఫ్ఎఫ్‌సి గ్రాంట్ ద్వారా మంజూరు చేసి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ సారథ్యంలో విద్యకోసం అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని మండలంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో దూసుకపోతుందని, ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని, తొందరగా పనిపూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసాపేట రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పి.చంద్రశేఖర్‌రావు, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈదునూరి నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, అక్టోబరు 3 ప్రభాతవార్త :



మండలకేంద్రానికి చెందిన మండల రైతు కోఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకులు సామాజిక వేత్త ఏల సోమసుందర్ మండలకేంద్రంలోని నర్సింహారెడ్డి స్వగృహానికి వెళ్లిసర్పంచ్ రమాదేవి-నర్సింహారెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తికి తీవ్రగాయాలు

రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :

విద్యుత్‌షాక్‌కు గురై ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని కంచనపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగింది. గ్రామానికిచెందిన గొంగళ్ల కిరణ్ గ్రామంలో విద్యుత్ మరమ్మతులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదేక్రమంలో సాయంత్రం గ్రామంలోని ముదిరాజ్ కాలనీలో విద్యుత్ సమస్య తలెత్తడంతో ఈవిషయం కిరణ్ దృష్టికి తసుకరాగా ఎల్‌సీ తీసుకుని స్తంభం ఎక్కి విద్యుత్ మరమ్మతులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో చేయి పూర్తిగా కాలిపోయి కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌కు తరలించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంగానే ఈ ప్రమాదం జరిగిందని విద్యుత్ అధికారులు ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## జూనియర్ స్టేట్ మీట్‌కి సునీత్‌కుమార్, రౌణక్ ఎంపిక

జనగామ టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :

సూర్యాపేటలో జరిగే జూనియర్ నేషనల్ మీట్‌కి ఎంపికైనందుకు సునీత్‌కుమార్, రౌణక్‌లను కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహ్మద్ అఫ్జల్, కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి మరిపెల్ల రవిప్రసాద్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోఎడ్యుకేషన్ లో ఏఇటి మొదటి సంవత్సరం చదువుతున్న గుల్లూరి సునీత్‌కుమార్ అండర్ 16విభాగంలో షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం పొంది గోల్డ్‌మెడల్, హ్యామర్‌త్రో విభాగంలో ద్వితీయ స్థానం పొంది సిల్వర్ మెడల్, ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతునన జగదంపల్లి రౌణక్ అండర్ 18 హ్యామర్‌త్రో విభాగంలో తృతీయస్థాయం పొంది బ్రౌంజ్ మెడల్‌ను ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన సౌత్‌జోన్ స్టేట్ లెవల్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి సాధించి ఈనెల 20న సూర్యాపేటలో జరిగే జూనియర్ నేషనల్ మీట్‌కి ఎంపికైనందుకు సునీత్‌కుమార్, రౌణక్‌లను కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహ్మద్ అఫ్జల్, కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి మరిపెల్ల రవిప్రసాద్ వారిని ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. 20న జరిగే జూనియర్ నేషనల్ మీట్‌లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావాలని రౌణక్, సునీత్‌కుమార్‌లను కోరారు. జాతీయస్థాయి సెలక్షన్‌కు సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, అధ్యాపకులు శేఖర్, శతినందిని పటేల్, గణేష్, కాపర్తి శ్రీనివాస్, తిరుమలేశ్, మధు, శిరీష, తోటి విద్యార్థులు వారిని అభినందించారు.



## 5న ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేద్దాం

బచ్చన్నపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :



జీపీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని ఇందుకు మండలం నుంచి పెద్దఎత్తున సిబ్బంది సబకు తరలిరావాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు కొమురెల్లి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో కారోబార్లు, సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కారోబార్లు ప్రభాకర్, బాబుగౌడ్, నాగయ్య, లలిత, శ్రీనివాస్, అశోక్, సిబ్బంది అంజి, దయాకర్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని, ఇచ్చిన హామీ అమలుకు నోచుకోనందున తిరిగి సమ్మెబాట పట్టాలని సంఘం యోచిస్తున్న నేపథ్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాల కారోబార్లు, సిబ్బంది 5న ఉదయం 9గంటల వరకు మండలకేంద్రంలోని పాత గ్రామ పంచాయతీ వద్దకు చేరుకోవాలన్నారు. అక్కడి నుంచి పలు వాహనాలలో తరలివెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

కొడకండ్ల, అక్టోబరు 3 ప్రభాతవార్త :



మండలంలోని రంగాపురం గ్రామానికిచెందిన బీఆర్ఎస్‌సీనియర్ నాయకులు దూదిమెట్ల సోనాబాబు సతీమణి స్వర్ణలత హైదరాబాద్‌లో ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందగా ఆమె భౌతికదేహాన్ని మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లూరి సైదులు, గ్రామపార్టీ అధ్యక్షులు మద్దెల భిక్షపతి, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ దుబ్బాక భాస్కర్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వల్లూరి రామస్వామి, మండల యూత్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, బొబ్బిలి కనకయ్య, యాదవసంఘం కార్యదర్శి వల్లపు అనిల్, మాజీ సర్పంచ్ వల్లూరి సోమల్లు, వార్డుసభ్యులు శ్రీను, రవి, సీనియర్ నాయకులు దర్గయ్య రామచంద్రు, ఆంజనేయులు, లచ్చయ్య, రణధీర్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి

## - అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని విభాగాల సిబ్బంది సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధ్యక్షతన రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్, అంచనాల వ్యయం, వీడియో సర్వేలైన్ సిస్టం, అనుమతుల మంజూరు, చెక్‌పోస్టుల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందికి ముందస్తు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ ఎన్నికల విభాగంకు సంబంధించి ప్రతి విభాగానికి ఒక నోడల్ అధికారిని నియమించి ఇప్పటికే పలుదఫాల్లో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని మాస్టర్‌ట్రైనర్స్ ద్వారా సంబంధిత విభాగానికి సంబంధించి అనుసరించాల్సిన వ్యూహం, ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలా విధులు



నిర్వహించాలో చెక్‌పోస్టుల నిర్వహణ, సీజింగ్, తదితర అంశాలపై సుదీర్ఘ శిక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని విభాగాల సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆయన ఈసందర్భంగా ఆదేశించారు. సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి ఈఆర్వోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, ఏఈఆర్‌ఓలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్టీజోన్-2 లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పునఃప్రారంభించాలి

జఫర్‌గఢ్, అక్టోబరు 3 ప్రభాతవార్త : మల్టీజోన్ 2లో నిలిచిపోయిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పునః ప్రారంభించాలని, అర్హతగల స్కూల్ అసిస్టెంట్లకు హెచ్ఎం పధోన్నతులు కల్పించిన తదుపరి స్కూల్ అసిస్టెంట్ బదిలీలు నిర్వహించాలని టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ పధోన్నతులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరిచేస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు విద్యాశాఖలో పెనుసంక్షోభాన్ని సృష్టించాయన్నారు. 2010కంటె ముందుగా సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చినందునే 2012 డీఎస్సీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులు టెట్ రాయాలన్న ఆలోచన కూడా చేయలేదని, ఇప్పుడు హఠాత్తుగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం స్కూల్ అసిస్టెంట్ పధోన్నతికి టెట్ తప్పనిసరి చేయడం అన్యాయమన్నారు. పధోన్నతులకు మినహాయింపును కొనసాగించాలని, వీలుకాని పక్షంలో వచ్చే ఐదు సంవత్సరాలలో టెట్‌పాస్ కావాలనే షరతులతో ఇతర అర్హతలు కలిగిన ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పధోన్నతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే ఆ మేరకు హైకోర్టు అనుమతి తీసుకోవాలని సూచించారు. జీవో నెం.15, 110 ద్వారా స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేసిన 10479 భాషాపండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు హైకోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుత షెడ్యూల్‌లోనే ప్రమోషన్లు కల్పించాలని, అప్‌గ్రేడ్ అయిన పోస్టుల్లో పధోన్నతి రాకుండా మిగిలిపోయిన భాషాపండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు సమాన సంఖ్యలో ఎస్‌జీటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజస్, స్కూల్ అసిస్టెంట్, ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా అప్‌గ్రేడ్ చేసి సవరించిన సర్వీసు నిబంధనల జీవోలు నెం.2,3ల ప్రకారం భాషాపండితులకు జీవో నెం.9,10ల ప్రకారం పీఈటీలకు పధోన్నతులు కల్పించాలని జయప్రకాశ్ డిమాండ్ చేశారు.

# వడ్లకుప్పలతో ప్రయాణీకులకు తప్పని తిప్పలు

తరిగొప్పుల, అక్టోబరు 3 ప్రభాతవార్త : జనగామ-హుస్నాబాద్ రహదారిలో ఏన్యా నాయక్ తండా నుంచి బొంతగట్టు నాగారం రోడ్డు మార్గంలో రహదారి మధ్య వరకు ధాన్యం ఆరబోయడంతో ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. రోడ్డుపై ఆరబోసిన ధాన్యం గమనించని వాహనదారులు వాటిని ఢీకొని ప్రమాదాల బారిన పడిన సంఘటనలు చాలానే ఉన్నాయి. అన్నదాతలు రోడ్డుకు ఇరుపక్కల వడ్లకుప్పలను పోయడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుంది.



కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు భయంతో ప్రయాణించాల్సి వస్తుందని వాపోతున్నారు. రోడ్డుపై వడ్లు ఆరబెట్టరాదని ఏమైనా ప్రమాదాలు జరిగితే యజమాని బాధ్యుడు అవుతారని పోలీసు వారి ఆంక్షలు ఉన్నప్పటికీ అవగాహన లోపంతో రైతులు మారడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి రైతులకు అవగాహన కల్పించి నష్టం జరగకుండా ప్రమాదాల నివారణకు పరిష్కారం చూపించాలని ప్రజలు కోరుతున్నారు.

# 8న జరిగే భవననిర్మాణ కార్మిక గర్జనసభకు వేలాదిగా తరలిరండి

## - మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

జనగామ టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త : ఈనెల 8న ఆదివారం రోజు మధ్యాహ్నం 12గంటలకు జనగామ పట్టణంలోని ప్రెస్టన్‌గ్రౌండ్‌లో జరిగే ఏఐటీయుసీ భవన నిర్మాణ కార్మిక గర్జన సభకు వేలాదిగా తరలిరావాలని ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జనగామలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో భవన నిర్మాణ కార్మికుల గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక రంగాల జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే వ్యవసాయరంగం తరువాత భవన నిర్మాణ కార్మికులకు రెండో ఉపాధిగా మారిందని, రెక్కల



కష్టం మీద ఆధారపడి బతుకుతున్న ఈ కార్మికుల సమస్యల సాధనకోసం పోరాటాలే మార్గమని, అందులో భాగంగానే జనగామలో భవన నిర్మాణ కార్మికుల గర్జనసభ ఏర్పాటు చేశామని రాజారెడ్డి తెలిపారు. ఈ బహిరంగసభలో కార్మికనేతలైన సీపీఐ మాజీ శాసనసభా పక్షనేత చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాసరావు, ఏఐటీయుసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్, రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర గౌరవ అద్యక్షులు ఉజ్జయిని రత్నాకర్‌రావు, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారబోయిన ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. నేడు పెరుగుతున్న జీవన ప్రమాణాలకు పెరుగుతున్న ధరలకు ఏమాత్రం సరిపోవడం లేదని అందువలన తిరిగి సంక్షేమ పథకాల ఆర్థికసహాయాన్ని పెంచుటకొరకు మరిన్ని సమస్యలు సాధించుట కొరకు భవన నిర్మాణ కార్మికుల గర్జన సభ ఇంతగా ఉపయోగపడుతుందని, ప్రతీ గ్రామం నుంచి కార్మికులు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మహిళాసంఘం రాష్ట్ర నాయకురాలు పాతూరి సుగుణమ్మ, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిసాయన్న, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్, భవన నిర్మాణ కార్మికసంగం జిల్లా నాయకులు రావుల సదానందం, జువారి రమేష్, జీడి ఎల్లయ్య, సుద్దాల యాదగిరి, అబ్రహం, కేమిడి మల్లయ్య, చామకూర యకూబ్, గూడెల్లిరాజు, లింగాల రాములు, దండవుల రాజు, నార్లపురం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

# లఖీంపూర్ కేరి సంఘటనకు వ్యతిరేకంగా నిరసన

పాలకుర్తి, అక్టోబరు 3 ప్రభాతవార్త :



లఖీంపూర్ కేరిలో రైతులపై కారుల నడిపి చంపిన కేంద్ర సహాయ మంత్రి అజయ్‌మిశ్రా తనయుడు ఆశిష్ మిశ్రాను కఠినంగా శిక్షించాలని, అజయ్‌మిశ్రాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం మండలకేంద్రంలో ఏఐకెఎస్ సీఐటీయు, ఏఐఎడబ్ల్యు మండల కమిటీల ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు ఆర్.సోమయ్య, చిట్యాల సోమన్న, సోమసత్యం, మాచర్ల సారయ్య, చందునాయక్ హాజరై మాట్లాడారు. సంయుక్త కిసాన్ మోర్చా-కార్మికసంఘాలు జాతీయస్థాయిలో ఇచ్చిన పిలుపులో భాగంగా లఖీంపూర్‌కేరీలో రైతులు, విలేకరి మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను, పంటల మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని, రుణవిముక్తి చట్టం చేయాలని, లేబర్‌కోడ్‌ను రద్దుచేయాలని అన్నారు. ఉపాధిహామీ పథకంలో 200రోజులు పనికల్పించి రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని, కౌలు రైతులను గుర్తించి రుణ అర్హత కార్డులు ఇవ్వాలని, వారికి బ్యాంక్‌లోన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 24గంటల విద్యుత్ సరఫరా నిరంతరం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బచ్చు శ్రీలత, ఇంద్రారెడ్డి, బాలు సోమనర్సయ్య, రాజు, సమ్మన్న, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోట్రేడ్ ఎక్స్పో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చిల్పూర్, అక్టోబరు 3 ప్రభాతవార్త : చిల్పూర్ మండల ఫోటోగ్రాఫర్స్ మంగళవారం జిల్లా సహాయ కార్యదర్శి కర్రకంటి నాగరాజు కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆదేశానుసారం స్థానిక మండల ఆఫీస్‌లో డీటీ విమల, ఎమ్మార్వో సరస్వతి చేతుల మీదుగా, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్ చేతుల మీదుగా హైదరాబాద్ ఎల్‌బీ నగర్‌లో ఈనెల 6,7,8 తేదీలలో జరగబోయే ఫోటోగ్రఫీ ఎక్స్పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫోటో అనేది ఒక మధురమైన జ్ఞాపకాన్ని, తిరిగిరాని జ్ఞాపకాలను గడిచిన రోజును గుర్తుచేస్తుందని, తనదైన నైపుణ్యంతో ఫోటోతీసి సజీవంగా నిలిపేది ఫోటోగ్రాఫర్ మాత్రమేనని కొనియాడారు. ఫోటోటేడ్ ఎక్స్పోను ప్రతీ ఒక్క ఫోటోగ్రాఫర్ వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో చిల్పూర్ మండల అధ్యక్షుడు కేసోజు రాజేంద్రచారి, సభ్యులు సోమ రవికుమార్, పిట్టల రాకేష్, ద్రాక్షపల్లి వరప్రసాద్, కొయ్యడ శ్రావణ్‌కుమార్, అన్నం సంతోష్, మచ్చకంటి రాజేష్, వద్దుల కుమార్, నారగోని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు

కొడకండ్ల, అక్టోబరు 3 ప్రభాతవార్త : మంత్రి దయాకర్‌రావు క్యాంపు కార్యాలయంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ రామవరం గ్రామానికిచెందిన సుమారు 150మంది యువతకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందచేశారు. లైసెన్స్ కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికి మధ్యాహ్న భోజనం కూడా ట్రస్టు ఆధ్వర్యంలో సదుపాయాలు కల్పించారు. ప్రోగ్రాం ఇన్‌చార్జి దేశగాని సతీష్‌గౌడ్, నాయకులు మందుల మల్లేశ్, మల్లారెడ్డి, ఎం.నరసింహస్వామి, జి.నవీన్, జి.శ్రీను, ఎ.రమేష్, పి.రాజారెడ్డి, కె.సురేష్, యూత్ నాయకులు రణధీర్, కె.శ్రీను, ఎం.భూపాల్, యాదలక్ష్మీ, శ్రీవాణి, సోనిబేగం, స్వప్న, సోషల్‌మీడియా నాయకులు శంకర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కన్నాయిగూడెంలో ఆరోగ్యమేళా

-గర్భిణీలు, బాలింతలకి వైద్య పరీక్షలు

-టీబీ పేషేంట్స్ గురించి ఆరా

-జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య

కన్నాయిగూడెం ప్రభాతవార్త:

ములుగుజిల్లా కన్నాయిగూడెం మండలంలోని ప్రాథమిక వైద్యశాలలో మంగళవారం రోజున ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఆరోగ్యమేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య హాజరుకావడం జరిగింది. అనంతరం డీఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఆరోగ్యమేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మండలంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు రక్తం తక్కువగా ఉన్న వాళ్లని



గుర్తించి తగిన వైద్యం అందించడం, ప్రతిరోజు వారి స్థితిగతులను పరిశీలన చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది. అలాగే మండలంలో ఇప్పటి వరకు 5మంది పేషేంట్స్ ఉన్నారని అందులో ఒకరు ప్రభుత్వం నుంచి టీబీ నివారణకు మందులు వాడి పూర్తిగా టీబీ నుండి కోలుకోవడం జరిగిందని పేర్కొన్నారు. టీబీ పేషేంట్స్ ఎవరూ కూడా ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ దావాఖానకి వచ్చి ఉచితంగా మందులు తీసుకోవాలని అలాగే వాళ్ళకి ప్రభుత్వం నెలకి రూ.500 అందించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని ఒక గ్రామానికి చెందిన టీబీ పేషేంట్‌కి నిత్యావసర కోసం జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య రూ.500 అందించారు. మండలంలోని బీపీ, షుగర్ పేషేంట్స్‌కి బీపీ. షుగర్ చూసి తగిన మందుల ఇవ్వడం జరిగింది. బీపీ, షుగర్ ఉన్న వాళ్ళు నెల ప్రభుత్వం దావాఖానకి వచ్చి మందులు ఉచితంగా పొందాలని కోరడం జరిగింది. డీపీ, షుగర్ ఉన్న వాళ్ళు సక్రమంగా మందులు వాడని యెడల పక్షవాతం రావడం జరుగుతుందని నిర్లక్ష్యం చేయకుండా సక్రమంగా మందులు వాడాలని పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి 50మంది గర్భిణీ స్త్రీలు, ప్రజలు కన్నాయిగూడెం ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ అభినవ్, డాక్టర్ అభినవ్, డాక్టర్ ఉషారాణి, పల్లె దవాఖాన డాక్టర్లు డా.అన్విషా, డాక్టర్ గిరి, డాక్టర్ ప్రణీత కుమార్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, భాస్కర్ రావు, ఓం ప్రకాష్, లక్ష్మీ నారాయణ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో యువకుల చేరిక

గణపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన 25మంది యువకులు కాంగ్రెస్, బిజేపి పార్టీలను వీడి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నర్రా రాకేష్, చెన్నపురి రాజు, శంకర్, గుండు సుభాష్, గుండు సురేష్, గుండు సందీప్, నాగవెల్లి రాంచందర్, మహేష్, భాస్కర్, కుంట నితిన్, బద్ది మహేష్, బొల్లం మధూకర్, కత్తెర నర్సింహరాజులు, ప్రవీణ్, మామిడి సాయి, మేకల రాజుకర్, అస్లాంతో పాటు 25మంది పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహ రావు, పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, సీతారాంపూర్ సర్పంచ్ రామంచ భద్రయ్య, కొండాపూర్ ఎంపిటీసీ మంద అశోక్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ వీసం భరత్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పైనా వెంకటేష్, నాయులు గంధం ఓదాకర్, జాఫర్, మినుగు అశోక్, ఏంపల్లి రాకేష్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 5న ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నెక్కొండ, అక్టోబర్ 3, ప్రభాతవార్త



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియూ అనుబంధం నెక్కొండ మండలంలో గ్రామ పంచా యతీ కార్మికులనుద్దేశించి చాగంటి వెంకటయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సమస్యలపై 34 రోజుల పటిష్టమైన సమ్మెచేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరిస్తానని నమ్మించి మోసం చేసి సమ్మె విరమింప చేసిందని అన్నారు.ఈ నెల 5వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరాపార్కు నందు ధర్నా కార్యక్రమం కలదు అందులో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కార్మిక వర్గమంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భూక్య నరేష్, యూనియన్ మండల అధ్యక్షుడు చలకలపల్లి వీరస్వామి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, మెరుగు మదార్ సూరమ్మ, రాజు, మహమ్మద్ పాషా, కృష్ణ, ప్రవీణ్, యాకయ్య, వెంకటేష్, నాగేష్, రాజు, సుజాత, స్వరూప, రామ నరసమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ప్రభాకర్‌కు సన్మానం

నెక్కొండ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ఇటీవలే జరిగిన నెక్కొండ మండల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీగా సీనియర్ జర్నలిస్ట్ మునిగే ప్రభాకర్ ఎన్నిక రావడం హర్షిస్తూ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ భవన్‌లో ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ ఎమ్మార్పీఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, ఏబీటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నమ్మిన వృత్తిలో ప్రాణాన్ని పణంగా పెట్టి నిజాలు నిర్భయంగా తన కలంతో సమాజంలో అసమానతలను వెలికి తీసి సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని నిలబడ్డ నికార్సైన నీ నంబరుడు నిజాయితీపరుడు ప్రభాకర్ అని ఆయన కలంతో చేసినటువంటి సమాజ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి, మండల అధ్యక్షులు, ఈదునూరి వెంకటేశ్వర్లు, యాకుబ్, ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు వద్దూరి కుమారస్వామి, దళిత సంఘాల నాయకులు జంజాల యాకుబ్, తాటికాయల యాకయ్య, జనర్ధన్, దళిత కవి మందుల పరమాత్మ, కందిక అశోక్, సతీష్, రాకేష్, శ్రీనివాస్, మైదం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ద్వారానే పేదలకు పెద్దపీట

-రైతులకు అందుబాటులో మెరుగైన ఎరువులు

-ఏజెన్సీ ప్రజలకు రెండు కేంద్రాల ద్వారా సేవలు

-ప్రైవేటు షాపులను ఆశ్రయించి నష్టపోవద్దు

-ఆ సంఘం సేవలను రైతులు వినియోగించుకోవాలి

మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీలోని రైతులకు విస్తృతంగా సేవలను అందించుటకు సహకార సంఘం బలోపేతం దిశగా అడుగులు వేస్తుంది. రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సేవలను పెంచారు. తాడ్వాయి, కాటాపురం,



ఏరియాలలో రెండు భవనాలను నిర్మించి సేవలను అందిస్తున్నారు. సంఘం డైరెక్టర్లు, గ్రామాలలోని అన్ని వర్గాల రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రైతులు ప్రైవేటు ఎరువుల షాపులను ఆశ్రయించి నష్టపోవద్దని సూచిస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి సరిపడే ఎరువులను అందుబాటులోకి తెచ్చారు. రైతులకు కావాల్సిన అన్ని రకాల ఎరువులు ఈ కేంద్రాలలో నిల్వలు ఉన్నాయి. సంఘం సిబ్బంది కేంద్రాలలో సేవలు అందిస్తున్నారు. రైతులకు మెరుగైన సేవలను అందించుటకు సొసైటీ చైర్మన్, డైరెక్టర్లకు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌ను ముందుగానే రైతులకు కావాల్సిన ఎరువులను అందిస్తూ సహకార సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. దళారుల వల్ల రైతులు మోసపోకుండా ప్రభుత్వం అందించే మేలు రకమైన ఎరువులను ఇస్తూ మద్దతు ధర ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రబీ సీజన్‌లో సైతం ముందస్తుగా ప్రణాళికలు రూపొందించి కావాల్సిన ఎరువులను తెప్పించుటకు చర్యలు చేపట్టారు. ఏజెన్సీలోని అన్ని వర్గాల పేద రైతులకు సహకార సంఘం పెద్ద పీట వేస్తుంది. అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ములుగు జిల్లాలోనే అగ్రగామిగా నిలుస్తుంది. తాడ్వాయి సహకార సంఘం ఘనకీర్తి చాటుతుంది. తాడ్వాయి, కాటాపురం, బీరెల్లి, నార్లాపురం, లింగాల ఏరియాలలో సైతం సంఘం సేవలను విస్తృతపరిచింది. రైతులు కావాల్సిన వస్తువులను సంఘం దగ్గరకు వచ్చి తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

# పస్ర రాంపూర్‌లో ముమ్మరంగా సాగుతున్న ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణపనులు

పస్ర ప్రభాతవార్త:



గోవిందరావు పేట మండలంలోని పస్రా రాంపూర్‌లో ఉపకేంద్ర పనులు చురుకుగా సాగుతున్నాయని, ఈ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి చొరవతో కలెక్టర్ రాంపూర్‌లో ఆరోగ్య ఉప కేంద్రంను మంజూరు చేశారని, గ్రామస్తుడు కోమటిరెడ్డి సమ్మిరెడ్డి తెలిపారు. వైద్యం కోసం పస్రాలో గల పోలీస్ స్టేషన్ పక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఈ రాంపూర్ గ్రామస్తులు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వచ్చేది కానీ, ఇప్పుడు అంత దూరం వెళ్లకుండా రాంపూర్ గ్రామస్తులకు అందుబాటులో ఉండే విధంగా నిర్మిస్తున్నామని, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ తెలిపారు. గ్రామస్తులు సంతోషం వ్యక్తం తెలియజేస్తున్నారు. దీనిలో ఐదు రూములు నిర్మిస్తున్నారు. మెడికల్ ఆఫీసర్ ఛాంబర్ ల్యాబ్ సౌకర్యం, పేషెంట్లు వెయిటింగ్ రూమ్ హాల్ అటెచడ్ బాత్ రూమ్ మొదలైనవి అన్ని అంగులతో ఇది నిర్మిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇంకో నెలలోపు ఈ నిర్మాణం పూర్తవుతుందని వారు తెలియజేశారు. రాంపూర్ గ్రామస్తులు ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డికి రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, దామల సమ్మిరెడ్డి, సూడి సతీష్ రెడ్డి, వెలిశాల స్వరూప, లావుడియా రామచందర్ నాయక్, యాస పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా మరియు ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొహీర్ పరిధిలో గల ఆకుల వారి గణపురం మూడవ సబ్ సెంటర్ నందు ఆరోగ్య మహిళా కార్యక్రమం మరియు ఆరోగ్యం మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 1.అసంక్రమిత వ్యాధుల స్కీనింగ్ 2.గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు 3.టీబీ లక్షణాలున్న వారికి తెమడ పరీక్షలు 4.టీబీ ఛాంపీయన్ ర్యాలీ 5.డ్రాప్ ఔట్స్‌కి టీకాలు వేయడం 6.మహిళలకు ఎనిమిది రకాల వ్యాధులకు సంబంధించి స్క్రీనింగ్ చేయడం జరిగింది డాక్టర్ మంకిడి వెంకటేశ్వర్లు పిఓఎన్సిడి, వైద్యాధికారి డాక్టర్ సుమలత, డాక్టర్ సుచరిత ఎం ఎల్ హెచ్ పి, సూపర్వైజర్ కమల పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు నష్టపరిహారం కల్పించండి

కన్నాయిగూడెం ప్రభాతవార్త :

మంగళవారం ములుగు ఎమ్మెల్యే సీతక్కకు కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం గ్రామ పంచాయితీ గుట్టల గంగారం, పాత తుపాకులగూడెం భూ బాధితులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సీతక్కతో గ్రామస్తులు మాట్లాడుతూ సమ్మక్క సాగర్ బ్యారేజ్ భూ నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్, ఇండ్లు, నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విన్నవించారు. అలాగే గుట్టల గంగారాం ముంపు భూములకు నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. గ్రామస్తుల వెంట కన్నాయిగూడెం వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ గ్రామ పెద్దలు కోరం సమ్మయ్య, ఆలం గాబ్రీల్, కుర్సం బాబు, సంద్ర శాఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంపై వివరాల సేకరణ



కురవి, అక్టోబర్03, ప్రభాతవార్త

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థినిలు రూరల్ అవేర్‌నెస్ వర్క్ ఎక్స్‌పీరియన్స్‌లో భాగంగా మంగళవారం మండలంలోని గాజాతండాలో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్న రైతు ధరావత్ బాబులాల్‌ను కలసి వివరాలు సేకరించారు. గత మూడు సంవత్సరాల నుండి సేంద్రియ పద్ధతిలోనే వ్యవసాయం చేస్తున్నాడని తద్వార అధిక లాభాలు పొందినట్లు తెలిపారు. తద్వారా ఇతర రైతులకు ఆదర్శరైతుగా నిలిచాడు. పూణె ధన్వంతరి కంపెనీ వారు ఆర్గానిక్ సర్టిఫికేట్‌తో సత్కరించినట్లు రైతు తెలిపారు. వివరాల సేకరనలో విద్యార్థినీలు హరిప్రియా, కీర్తన, ప్రవలిక, రంజని, లికితలు ఉన్నారు.

## జెఏసి కన్వీనర్‌గా వెంకన్నగౌడ్



మహబూబాబాద్ నె(ప్రహా) సెంటర్ 3(ప్రభాతవార్త:

గౌడ సంఘాల జేఏసి జిల్లా కన్వీనర్‌గా సమ్మేట వెంకన్న గౌడ్‌ను ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లాలోని గౌడ సంఘాలు అన్నికలిసి జిల్లాకేంద్రంలోని వికాస్ కాలేజిలో సమావేశమై నూతనంగా జేఏసిని ఏర్పాటు చేశారు. జిల్లాజెఏసి కన్వీనర్‌గా సమ్మేల వెంకన్నగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకన్న మాట్లాడుతూ గౌడ హక్కుల కోసం అదేవింగా అబివృద్ధికోసం నిరంతరం పాటుపడుతానని అందుకు సంఘాలనేతల సహాకారం వెల్లవేళ్లల ఉండాలని కోరారు. ప్రదానంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుకు కృషిచేస్తానని చెప్పాడు. .ఈ సమావేశంలో బిక్కి వెంకటేశ్వర్లు, గౌని వెంకన్న ,జెర్రిపోతుల వెంకన్న ,తండా సతీస్, ముంజుల రాజేందర్, జేర్రి పోతుల రంగన్న ,బెల్లకొండ శ్రీనివాస్, మండ విక్రంగౌడ్, నక్కనాగార్జున, తండా సందీప్‌గౌడ్, నల్లమాస రవి ,వల్లాలరాజేందర్, వల్లాల శ్రావణ్‌గౌడ్, వంగ సురేందర్‌గౌడ్, గణేష్ బుడిగ భద్రసేనా, గడ్డంసమ్మయ్యతదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

మహబూబాబాద్, అక్టోబర్03, ప్రభాతవార్త

నూతనంగా నిర్మాణం చేపడుతున్న మున్సిపాలిటి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణితో కలసి నిర్మాణ పనులను పరిశీలించారు. భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట డిఈ ఉపేందర్, బోనగిరి గంగాధర్, టిపివో నవీన్, కాంట్రాక్టర్‌లు తదితరులు ఉన్నారు.

## ఎన్‌సిడిపై శిక్షణ కార్యక్రమం

మహబూబాబాద్, అక్టోబర్03, ప్రభాతవార్త



వైద్యాధికారులకు, ఎన్సిడి స్టాఫ్ నర్స్‌లకు, హెల్త్ సూపర్ వైజర్స్‌కి, ఐడిఓసి బిల్డింగ్‌లో జిల్లా వైద్యాధికారి అంబరీష శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిడబ్ల్యూవో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ పిపిటి ద్వారా అవగాహన కల్పిస్తూ.. మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్లలో మానసిక ఒత్తిడి, తగిన శ్రమ లేకపోవడం వల్ల డయాబెటిక్, రక్తపోటు, క్యాన్సర్ వ్యాదులు రోజురోజుకు పెరుగుతున్నాయని క్యాన్సర్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాది నిర్ధారణ చికిత్సతో పాటు తదనంతరం సేవలకు సరైన విధంగా అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓఎన్‌సిడి డాక్టర్ రాజ్‌కుమార్, కెవి రాజు, హెల్త్‌ఎడ్యుకేర్ డిడిఎం రాజకుమార్, డిఈవో ఉమాకర్, సినియర్ సూపర్‌వైజర్‌రమేష్, వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి అజయ్‌మిశ్రాను బర్తరఫ్ చేయాలి



మరిపెడ, అక్టోబర్03, ప్రభాతవార్త

లఖింపూర్‌కేరిలో నలుగురు రైతులు, ఒక విలేఖరి మరణానికి కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్‌మిశ్రాను వెంటనే బర్తరఫ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో కేంద్రప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నిరసన తెలిపారు. అక్టోబర్3న లఖింపూర్‌కేరిలో దారుణ ఘటన జరిగి సంవత్సరం పూర్తియిన సందర్భంగా బ్లాక్‌డేగా పాటించారు. రైతుల మృతికి కారణమైన దోషులపై చర్యలు తీసుకోవాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, రైతంగానికి వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొండ ఉప్పలయ్య, నందిపాటి వెంకన్న, కామిండ్ల వెంకన్న, విజయ్, ఎల్లయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పరుగులు పెడుతున్న డోర్నకల్



కురవి, అక్టోబర్03, ప్రభాతవార్త

ఎమ్మెల్యే రెడ్యానాయక్ సారథ్యంలో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని కురవి సోసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్, బిఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్‌లు అన్నారు. మండలంలోని నేరడ గ్రామంలోని ఎస్సి కాలనీలో రెడ్యానాయక్ ఎస్‌డిఎఫ్ నిధుల నుండి మంజూరైన రూ.10లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిఎం కేసీఆర్, నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రజలకు సూపరిపాలన అందిస్తున్నారన్నారు. గత పాలకులు చేయని అభివృద్ధిని సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేళ్లలోనే చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మల్లెపాక మధు, నాయకులు నీలం నాగరాజు, వార్డు సభ్యులు మట్టి ఉపేందర్, కోలా మల్లేష్, మదురి యాకన్న, నాయకులు చొక్కయ్య, ఇద్దమ్మ, జక్కుల రమేష్, ఉప్పలయ్య, నరేష్, మహేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిపై చర్యలు తీసుకోవాలి



కురవి, అక్టోబర్03, ప్రభాతవార్త

లఖింపూర్‌కేరి ఘటనలో నలుగురు రైతులు, ఒ విలేఖరి మరణించారని దీనికి కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అశీష్‌కుమార్ మిశ్రాపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఘటన జరిగి సంవత్సరం పూర్తయినా బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రైతులపై పెట్టిన అక్రమకేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. ప్రధానమంత్రి రైతులకు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె మల్సూర్, మల్లయ్య, మాలోతు కిషన్, కట్ల కృష్ణయ్య, మల్లయ్య, వెంకన్న, శ్రీను, పాశం వెంకన్న, పద్మ, యశోద, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పేదలకు అండగా కేసీఆర్



మరిపెడ, అక్టోబర్03, ప్రభాతవార్త

సబ్బండవర్గాలకు అండగా సిఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని మహబూబాబాద్‌జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని బీచ్‌రాజుపల్లిలో ఆయన స్వగృహంలో మండల టైలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రతి టైలర్‌కు జాక్ కుట్టుమిషన్, 200యూనిట్ల ఉచిత విద్యుత్, గృహలక్ష్మి పథకంలో ప్రాధాన్యత కల్పించాలని వారు కోరగా అందుకు నవీన్‌రావు సానుకూలంగా స్పందిస్తూ అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా నావంతు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సతీష్, జాఫర్‌అలీ, ఉపేందర్, ఉప్పలయ్య, గణేష్, శ్రీను, హరికిషన్, శ్రీనివాస్, దామోదర్, రమేష్, మురళి, అశోక్, బాలు, సురేష్, నాగరాజు, సతీష్, రామ్‌నారాయణ పాల్గొన్నారు.

## ఎడ్జర్లలో కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకలు



మరిపెడ, అక్టోబర్03, ప్రభాతవార్త

గత 25ఏళ్లుగా ఉద్యమప్రస్థానం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్)కు ఉందని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జిన్నా లచ్చయ్య అన్నారు. మంగళవారం ఎడ్జెర్ల గ్రామంలో కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా జెండా ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 1998అక్టోబర్2న గాంధీజయంతి రోజున ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన లక్ష్యంతో ఏర్పడిన సామాజిక ఉద్యమ సంఘం అన్నారు. వేల సంవత్సరాలుగా ఓవైపు దళితులు, సామాజిక అణిచివేత, మరోవైపు ఆర్థిక దోపిడికి, అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికి కులవివక్షత, అంటరానితనం పల్లెల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతూ విశ్వరూపం దాల్చుతుందన్నారు. కెవిపిఎస్ పోరాట ఫలితంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పడిందన్నారు. ప్రతి దళిత కుటుంబానికి 300యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. ఎన్నికల కంటే ముందే దళితులకు దళితబంధు నిధులు వారివారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్, గోపి, రమేష్, మధుసూదన్, డాక్టర్ మల్లేశం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీ బంధు ప్రకటించాలి

మరిపెడ, అక్టోబర్03, ప్రభాతవార్త

కూలి పనులు చేసేవారికి కూలిబంధు ప్రకటించాలని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలో సంఘం సమావేశం నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడుతూ.. పని దినాల్లో రోజుకు రూ.600 చెల్లించాలన్నారు. ఉపాధిపనులు జరిగే ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలన్నారు. 57సంవత్సరాలు నిండిన ప్రతి కూలికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. నవంబర్ 1నుండి 5వ తేదీ వరకు బిహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే బికేఎంయు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. వారి వెంట సిపిఐ మండల కార్యదర్శి ఎం.బాలకృష్ణ, దయాకర్, ఎండి రషీద్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బదిలీల షెడ్యూల్ అమలు చేయాలి

తొర్రూరు,సెప్టెంబర్ 03,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందే ప్రకటించిన పదోన్నతులతో కూడిన బదిలీ షెడ్యూలను అమలు చేయాలని కొమ్మనపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు రాయిపెల్లి యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం మాట్లాడుతూ 21 సంవత్సరాల నుండి ఎస్జీటిగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాడినటువంటి ఉపాధ్యాయులకు ఇన్ని సంవత్సరాలు తర్వాత ప్రమోషన్ కల్పిస్తూ చేయడం సంతోషమైనప్పటికీ ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ నుండి గెజిటెడ్ ఎచ్ఎంల ప్రమోషన్స్ తప్ప ఎస్జీటిల నుండి స్కూల్ అసిస్టెంట్స్ గా మరియు పండిట్ పీఈటీల ప్రమోషన్స్ చేయకుండా బదిలీ షెడ్యూల్ విడుదల చేయడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మరోసారి పునరాలోచించి కొద్దిరోజుల సమయం తీసుకుని ప్రమోషన్స్ తో కూడినటువంటి బదిలీలు చేస్తేనే వ్యవస్థకు ఉపాధ్యాయులకు నష్టం జరగకుండా ఉంటుందని అన్నారు.

## తొర్రూరు వార్త

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

నెల్లికుదురు, అక్టోబర్ 3, ప్రభాతవార్త

నేడు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1గంట వరకు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్లో విద్యుత్ వినియోగదారుల సదస్సు ద్వార విద్యుత్ సమస్యలపై లోకల్ కోర్టును ఏర్పాటు చేసినట్లు తొర్రూరు విద్యుత్ డిఈ మధుసూదన్,ఏడిఈ పాపిరెడ్డిలు తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ..నేడు నిర్వహించే లోకల్‌కోర్టులో విద్యుత్ పునరుద్దరణ,కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లను మార్చడం,వోల్టేజీ హెచ్చుతగ్గులు,డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల,లోపాలు ఉన్న మీటర్లను మార్చడం,నూతన సర్వీసు మంజూరి,అదనపు లోడు క్రమబద్దీకరణ,సర్వీస్ పేరు మార్పు,వాడకంకన్న హెచ్చుగా బిల్లులు రావడం,కేటగిరి మార్పు,సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు పాల్గొని తమతమ సమస్యలను పరిష్కారం చేసుకోవడానికి విద్యుత్‌శాక తరుపున అందచేస్తున్న ఇదోక సువర్ణ అవకాశం అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ సింధు,సబ్ ఇంజనీర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోడీకి తాకట్టు పెట్టిన కేసీఆర్

### -యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్

పర్వతగిరి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోడీకి తాకట్టు పెట్టిన కేసీఆర్ తన స్వార్ధ అధికార దాహానికి తెలంగాణ ప్రజలను బానసలుగా మార్చుతున్నాడని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఓటేస్తే అది నేరుగా బిజ ~పికి వేసినట్లేనని తెలంగాణ రాష్ట్రం వచ్చాక రెండుసార్లు పరిపాలించిన కేసీఆర్ పాలనలో ఏ వర్గాలు సంతృప్తిగా లేవని అన్నారు.ఎస్సీ,ఎస్టీ , బీసీ, మైనార్టీలు అడుగడుగున అన్యాయానికి గురవుతున్నారని వారు.అన్నారు.రెండుసార్లు టిఆర్ఎస్ పార్టీని ప్రజలు గెలిపించడంతో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని,ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని,కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళికతో ఎన్నికల్లో దిగబోతుందని,టిఆర్ఎస్,బిజెపి పార్టీలు అంతర్గత రహస్య ఒప్పందాలతో ఎన్నికల్లో ప్రజల్లోకి వస్తున్నాయని వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ప్రజల్లో పేరుకపోయిందని కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయని,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సోనియమ్మ తెలంగాణకు ఇచ్చినటువంటి 6 గ్యారంటీలను,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోనీ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా బూతులో ఉన్నటువంటి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని,రాబోయే రోజుల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో కొత్తవారిని యువకులను పార్టీలోకి తీసుకువచ్చే విధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పని చేయాలని వారు కోరారు.

## దళితులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

### డిహెచ్‌పిఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్

ఎల్కతుర్తి,ప్రభాతవార్త

మండల కేంద్రంలో మరుపాక అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి,దళితబంధు పథకాలను ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన లక్ష్యాలను విరుద్ధంగా అధికార పార్టీ కార్యకర్తలకు పళ్లెంలో ఫలహారంగా పంచి పెడుతూ స్థానిక ఎమ్మెల్యేలు హారులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ విమర్శించారు.మంగళవారం రోజున ఎల్కతుర్తిలో విలేకరుల సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేలకు ఎంపిక బాధ్యత అప్పగించి హారులైన వారికీ అన్యాయం చేస్తున్నారన్నారు.గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులు ఎంపిక ఆ పార్టీ నాయకులకు ఇచ్చి లిస్టులో లబ్ధిదారుగా ప్రకటించారన్నారు.గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి ఎంపిక చేయలేదన్నారు.నియోజకవర్గంలో ప్రభుత్వందళితబంధు పారదర్శకంగా అమలు చేయకపోతే రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి దళితుల చేత తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## చిట్‌ఫండ్ ఆఫీస్‌కు తాళం

తొర్రూరు,సెప్టెంబర్ 03,ప్రభాతవార్త



తొర్రూరు పట్టణ కేంద్రంలోని కమలజ్యోతి చిట్ ఫండ్ ఆఫీస్‌కు మంగళవారం బాధితులు సర్వి రమేష్ తాళం వేశారు.చిట్ పూర్తి అయ్యి రెండు సంవత్సరాలు గడుస్తున్నా డబ్బులు చెల్లించక పోవడంతో ఆఫీస్ చుట్టూ తిరిగి విసిగిపోయిన చిట్టి దారులు తమకు రావాలసిన డబ్బులకోసం గురువారం చిట్‌ఫండ్ ఆఫీస్‌కు వచ్చారు.తమకు డబ్బులు వెంటనే చెల్లించాలంటూ ఉద్యోగులను నిలదీశారు.చిట్ ఫండ్ కంపెనీ డబ్బులు చెల్లించక పోవడం చిట్ ఫండ్ ఆఫీస్‌కు తాళంవేసి నిరసన తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

రాయపర్తి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని కొండూరు గ్రామానికి చెందిన యువకులు మంగళ వారం తహసిల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ రోడ్డు వెడల్పుల్లో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా కొందరు గ్రామానికి చెందిన రాజకీయ నాయకులు అడ్డుపడుతున్నారని అన్నారు.అర్హులకు కాకుండా తమకు ఇష్టం వచ్చిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఒక ఇల్లుకు 10వేల రూపాయలు అక్రమంగా వసూల్ చేస్తున్నారని అన్నారు.దీనిపై విచారణ జరిపించి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వేను, సతీష్, విజయ్ కుమార్, నరేష్, ప్రకాష్, అనిల్, రాజేష్, అజయ్, రాజేష్, సందీప్, భాస్కర్, ప్రేమ్, రాజ్ కుమార్, మని రాజ్, సురేష్, శ్రీకాంత్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

పెద్దవంగర, అక్టోబర్ 03, ప్రభాతవార్త

మండలకేంద్రంలో నేడు ఉదయం 11గంటలకు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ఈదురు రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మండల ఎంపిడివో బి.వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు సమయపాలన పాటించి సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

## పర్వతగిరిలో హెడ్ అఫ్ ఫార్మ్ సపోర్ట్ బెటర్ కాటన్ క్షేత్ర సందర్శన

పర్వతగిరి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

పర్వతగిరి ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం బిసిఐ-డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా వారి సహకారంతో నిర్వహిస్తున్న రిజనరేటివ్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్‌ను బిసిఐ గ్లోబల్ నుండి ఏంజెల్ రోస్, హెడ్ అఫ్ ఫార్మ్ సపోర్ట్ కాటన్ కార్యాలు,ఆనంతారం, నల్లబెల్లి, పర్వతగిరిలో వెర్మీ కంపోస్ట్ బెడ్లను, నర్సరీ, సిటీ కంపోస్ట్‌లను,అవుసలకుంట తండాలను క్షేత్ర ప్రదర్శన చేసి ప్రజ్వల్ వారు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.దానికి మా వంతు సహకారం ప్రజ్వల్ సంస్థ వారికి అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ వంశీ కృష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్ హర్ష, ప్రజ్వల్ అధ్యక్షులు ప్రకాస్ రావు, సీఈవో రామ మూర్తి, డైరెక్టర్లు రాధిక, సరస్వతి, సంపత్ రావు, అనుముల శ్రీనివాస్, శ్రీధర్, మానస, హిమ, వర్షిణి, తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు డప్పుల పంపిణీ

పర్వతగిరి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

పర్వతగిరి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో డప్పు కళాకారులకు మన వర్ధన్నపేట శాసనసభ్యులు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరూరి రమేష్ ఆదేశానుసారం డప్పులను సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపీటీసీలు మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అమడగాని రాజు, చింతనెక్కొండ ఎంపీటీసీ కాసోజు మౌనిక రాజు, కొంక పాక సర్పంచ్ రమేష్, రైతు బంధు మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ మధు, చిన్నపెల్లి అజయ్, బోట్ల యాకయ్య, అర్శం యాకయ్య, చిన్నపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకుల ముందు పింఛన్ దారులు పడిగాపులు

ఎల్కతుర్తి,ప్రభాతవార్త


మండల కేంద్రంలో ఉన్న ది వైశ్య బ్యాంకు లిమిటెడ్ బ్యాంకు ముందు వృద్దులు ఉదయం 9గంటలకు వచ్చి ఆధార్ కార్డు అకౌంట్ జిరాక్స్ తీసి లైన్ ప్రకారం ఇవ్వడంతో జాప్యం జరుగుతుందని పెన్షన్ దారులు తెలిపారు.అలాగే బ్యాంకు ముందు గంటల కొద్ది వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వారు వాపోయారు.గత 4రోజులుగా3వ తేదీ వచ్చిన డబ్బులు ఇవ్వడం లేదని వృద్దులు వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

రాయపర్తి ప్రభాతవార్త :

మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను మంగళవారం మండల ఎన్నికల ఇన్చార్జ్ గుడిపూడి గోపాల్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీల ఏర్పాటు



**గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి, ఏపూరు, మచ్చర్ల, హనుమాన్‌తండా, బొల్లెపెల్లి, గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీలను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు నూనావత్ రమేష్‌నాయక్, బీరం శ్రీపాల్‌రెడ్డిలు ప్రకటించారు. బ్రాహ్మణపల్లి గ్రామ కమిటి అధ్యక్షుడిగా సమ్మెట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బాదావత్ రాందాస్, ప్రధాన కార్యదర్శిగా పబ్బోజు యాకాచారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బుర్ర రమేష్‌లు, ఏపూరు గ్రామ కమిటి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా బానోతు జయరాం, వీరబోయిన లింగన్న, ప్రధాన కార్యదర్శిగా బానోతు ఈశ్వర్, మచ్చర్ల గ్రామ కమిటి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కోటెం వెంకన్న, ఈసం నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా బొమ్మ వెంకన్నలు, హనుమాన్ తండా గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా అంగోత్ రవీందర్, ఇస్లావత్ నరేష్, ఉపాధ్యక్షుడిగా అంగోత్ చంద, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా భూక్య చందులాల్, బొల్లెపెల్లి గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎర్ర గట్టుమల్లు, బుర్ర లింగమూర్తి, ఉపాధ్యక్షుడిగా తంగెళ్లపల్లి సోమనర్సయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడిగె సతీష్, చంటి స్వామి, అమరేందర్‌రెడ్డి, మల్లేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# కేసముద్రంలో నల్లబ్యాడ్జీలతో నిరసన



**కేసముద్రం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

లకింపూర్ కేరి ఘటనపై దేశవ్యాప్త నిరసనలో భాగంగా కేసముద్రం జ్యోతిరావుపూలే సెంటర్‌లో సిపిఎం, సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి బొబ్బ యాకుబ్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్లచట్టాలపై 2021 అక్టోబర్‌లో శాంతియుతంగా లకింపూర్‌కేరిలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులపై జరిగిన హత్యాకాండకు భాధ్యుడిగా ఆరోపణలు ఎదర్కొంటున్న కేంద్రమంత్రి అజయ్‌మి శ్రాతేనిని వెంటనే ఆ పదవి నుండి తొలిగించాలన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించాలన్న కుట్రలో భాగమే రైతులపై దాడులకు కారణమని ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్, రైతుసంఘం మండల అధ్యక్షుడు కావటి నర్సయ్య, నాయకులు సూరారెడ్డి, రాజు, యాకయ్య, కరుణాకర్, రమేష్, ఏసు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌లో మడగూడ విద్యార్థుల ప్రతిభ



**గంగారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

గూడూరు జోనల్ పరిధిలో నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడల్లో తమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి జోనల్ స్థాయిలో ప్రథమ బహుమతులు సాధించడమే కాకుండా జిల్లాస్థాయి క్రీడలకు కూడా ఎంపికైనట్లు మడగూడ గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్-14, అండర్-17 విభాగాల్లో ఖోఖో, వాలీబాల్ పోటీల్లో పాల్గొని జోనల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. అదేవిధంగా జిల్లాస్థాయి క్రీడలకు ఖోఖో అండర్-17లో ఐదుగురు, అండర్-14లో ఐదుగురు, వాలీబాల్‌లో అండర్-17 నులుగురు, అండర్-14 ముగ్గురు, కబడ్డి అండర్-17లో ఒకరు ఎంపికైనట్లు హెచ్‌ఎం తెలిపారు. స్కూల్ గేమ్ క్రీడల్లో ప్రతిభను ప్రదర్శించేందుకు తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయ సిబ్బందిని పాఠశాల హెచ్‌ఎంతో పాటు గ్రామ సర్పంచ్ చుంచ వెంకటలక్ష్మిమహేందర్ అభినందించారు.

## కుట్టు మిషన్లు అందుకున్న లబ్దిదారులు



**కేసముద్రం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మండలానికి చెందిన 20 మంది మహిళా లబ్దిదారులు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా మంగళవారం కుట్టుమిషన్లు అందుకున్నారు. ఈమేరకు మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి స్థానిక బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి తరలివెళ్లిన మహిళా లబ్దిదారులకు ఎమ్మెల్యే కుట్టు మిషన్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నజీరహ్మద్, ఎఎంసి చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, మహేందర్‌రెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసిఆర్ తోనే ప్రజా సమస్యల పరిష్కారం

**30 ఏళ్ల సమస్యకు పరిష్కారం**

**రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ**

**ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**



**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

ఎన్నో ఏళ్లనాటి సమస్యలకు ముఖ్యమంత్రి కేసిఆర్ తోనే పరిష్కారం దొరికిందని, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ములుగు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ కల్పన రూప్ సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముగ్గురు రైతులకు పట్టా భూమిపై పూర్తి హక్కులను కల్పిస్తూ ప్రొసీడింగ్ ప్రతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా ఇంచార్జ్ మంత్రి సత్యవతి రాథోడ్ చొరవతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సహకారంతో రైతులకు పట్టాలిందించడం జరిగిందని అన్నారు. గత 30 ఏళ్లుగా ఎవరు పట్టించుకోని సమస్యను స్థానిక సర్పంచ్ కల్పన రూప్ సింగ్ తన దృష్టికి తీసుకురావడంతో తాను మంత్రికి తెలియజేయడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమంలో సుమారు 2 వేల ఎకరాలలో 200 మంది రైతులకు తమ ప్రభుత్వం పట్టాలందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పట్టాలతో రైతులకు భూమిపై పూర్తి హక్కులు రానున్నాయని నాగజ్యోతి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు పట్టాలు ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. భూమిపై ప్రొసిడింగ్స్ పొందిన వారిలో రైతులు నేరేళ్ల కిష్టయ్య, కైత స్వరూప రాణిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ విజయ భాస్కర్, సర్పంచులు పవన్ కుమార్, కొడిశల కుంట సర్పంచ్ మంజుల యాకూబ్, ముద్దురు తండా సర్పంచ్ పాల్గొన్నారు.

# రాష్ట్రం దొర కుటుంబం ఇంట్లో బందీ అయింది

**-డాక్టర్ కాళీప్రసాద్‌రావు**

**సంగెం,ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఒక దొర కుటుంబం ఇంట్లో బంధీ అయి ందని అంటూ జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు ఆరోపించారు. త్వరలో జరిగే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని మండలాల పరిధిలో గల గ్రామాల్లో తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న నిధులపై ప్రజలకు తెలియజేయడానికి గడప గడపకు ప్రచారంలో భాగంగా సంగెం మండల పరిధిలోని మంగళవారం రోజున తీగరాజుపల్లి గ్రామంలో సంగెం మండల బిజెపి అధ్యక్షులు బుట్టి కుమారస్వామి ఆధ్వర్యంలో గడప గడప ప్రచారంలో భాగంగా డాక్టర్ కాళీప్రసాద్‌రావు, మాజీఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రచారం చేశారు. అనంతరం గ్రామంలో విలేకర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీప్రసాద్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాలనలో



ప్రజలు విసుగు చెందారని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చేది రైతుబంధు కాదని రైతులను బొందపెట్టే బంధు అని సన్నకారు రైతు పేరుతో బిఆర్‌ఎస్ పార్టీ బడా భూస్వాముల నాయకులకోసమే రైతుబంధు ఇళ్లకు గుట్టలకు దోచిపెడుతూ వారి నాయకులను కాపాడుకుంటూ రాష్ట్ర ఖజానాను దోచి సంక్షేమం, అభివృద్ధి పేరుతో అరచేతిలో వైకుంఠన్ని చూపుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబికి నెట్టారని ఘాటుగా విమర్శించారు. అనంతరం మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన ఏలుతున్న కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ఒక వంతు కేసీఆర్ ప్రభుత్వం ఖర్చు పెడితే రెండు వంతులు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇస్తుందని ప్రతి సంక్షేమ పథకాల్లోకేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఈ నిధులను పక్క దారి పట్టించి ఒక కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాడని దేశానికే తెలంగాణ ఆదర్శంగానిలపారని బిఆర్‌ఎస్ కుటుంబ పార్టీ ఎమ్మెల్యేలు ప్రచారం చేయడం సిగ్గు చేటుగా ఉందని ఘాటుగా విమర్శించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నువ్వు రాజకీయ పరిజ్ఞానంలేని మాటలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసం సురేష్‌పటేల్, నాయకులు శేయాద్రి, రహిమతుల్లా, రంగరాజు కృష్ణపటేల్, రంగరాజు కిరణ్ పటేల్, వీరయ్య, చేరాలు, చంద్రమౌళి, రంగరాజు ప్రభాకర్‌పటేల్, బానోత్ వెంకట్ నాయక్, రంగరాజు రాజ్‌పటేల్, కోటేశ్వర్, సాయిలు, సత్యా

# మౌలిక వసతుల రూపకల్పనకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి

**-ఐదు కోట్ల యాభై ఒక్క లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు....**

**-నూతన గ్రామ పంచాయితీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర**

*టేకుమట్ల, అక్టోబర్ 03, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల రూపకల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో ఐదు కోట్ల 51 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, టేకుమట్ల మండల కేంద్రంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏంపేడు, రాఘవరెడ్డిపేట, సోమనపల్లి గ్రామాల్లో మంజూరు అయి నిర్మాణమైన నూతన గ్రామ పంచాయితీ భవనాలు, టేకుమట్ల మండల కేంద్రంలో వ్యక్తిగత మరుగుదొడ్ల ప్రయాణ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే గండ్ర ఆయా గ్రామా పంచాయితీల సర్పంచుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మారుమూల ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నారని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో అనేక మౌలిక వసతులు రూపకల్పన కోసం ప్రత్యేక కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న భారత రాష్ట్ర సమితి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి మూడోసారి కల్వకుంట్ల చంద్రశేఖర రావును ముఖ్యమంత్రిగా గెలిపించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి పోతన వేణి ఐలయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడాలి రమేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగీ రవి, సర్పంచులు ఉద్దామారి మహేష్, పందుగ శ్రీనివాస్, పొలాల సరోత్తంరెడ్డి, చింతలపల్లి విజయ స్వామి రావు, నల్లబెల్లి రామా రవీందర్, నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, చదువు మధుర మహేందర్‌రెడ్డి, గజ్జి సుజాత రమేష్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, బిలా ్లకంటి ఉమేందర్‌రావు, పొన్నం కోమల చంద్ర య్య, నామని రాజేందర్ మిట్టపల్లి వనమ్మ చంద్రయ్య, ఎంపిటిసిలు ఆది సునిత రఘు, పింగిలి వెంకటేశ్వర్‌రెడ్డి, బిక్కినేని అనిత సంపత్ రావు, బిఆర్ఎస్ మండల నాయకులు ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్యే చల్లా ఇండ్ల ముందు ఆశాల ధర్నా

**అడ్డుకున్న పోలీసులు,నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వాదం**

**రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

*హన్మకొండ,ప్రభాతవార్త*



గత తొమ్మిది రోజులుగా ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఆశాలు సమ్మెలో భాగంగా మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ ఇంటి ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఏకశిలా పార్కు నుండి మెయిన్ రోడ్డు మీదుగా చీఫ్ విప్ ఇంటికి చేరుకున్న ఆశాలను పోలీసులు భారీ కేడ్ పెట్టి అడ్డుకోవడం జరిగింది.పోలీసులు ఆవడంతో సిఐటియు ఆశాలకు మధ్య వాగ్వాదం జరిగింది.దీంతో అక్కడే బైఠాయించిన ఆశావర్కర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యంతో పాటు ఐదు లక్షల ప్రమాద బీమా కలి ్పంచాలని సిఐటియు జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ధర్నా చేస్తున్న సిఐటియు ఆశావర్కర్లును పోలీసులు ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు ఒప్పించి అనుమతించారు. సమస్య లతో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌కు అందజేశారు.అంతేకాకుండా ఏకశిలా పార్కు నుండి కాళోజీ విగ్రహం మీదుగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇంటి ముందు ఆశాలు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేశారు.ఆశాల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాబోయె ఎన్నికల్లో ఓడించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఆశలకు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శిరాగుల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా 26వేల మంది ఆశాలు ఫిక్స్ వేతనం 18వేల రూపాయలుకావాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పారితోషికంతో లేని పనులను ఆశాలతో చేయించ రాదని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న సీఎం కేసీఆర్ పట్టించుకోవడం లేదని విమ ర్శించారు. సమస్యలను పరిష్క రించకపోతే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయ కులు పుల్ల అశోక్,ఆశ యూనియన్ నాయ కులు యాకూబి సిహెచ్ శ్రీవాణి, శోభ, కల్పన, పుతిలి పద్మ,రజిత, సంధ్య, సుమలత, సుభాషిని, సునీత, సూర్య కళ, రాణి, రమ,సుకన్య నవమని, ఆశాల పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

*ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :*

**మొదటి పేజీ తరువాయి**



పేర్కొన్నారు. అలాగే నర్సింగాపూర్, లక్ష్మీదేవిపేటలో సైతం 20 మంది చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరే వారిని సీతక్క కండువా కప్పి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ రెండవ విడత దళిత బంధు, గృహలక్ష్మీ పథకంలో అర్హులకు అన్యాయం జరిగిందని, ఇల్లు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులను ఇళ్లలోకి రానివ్వ వద్దని, కరోనా సమయంలో, వరదలు వచ్చిన అండగా నిలబడింది నేనేనని ఆమె తెలిపారు. తాను ములుగు నియోజక వర్గంలో ఎన్నడు రాజకీయం చేయలేదని, ఎవరిని ఇబ్బంది పెట్టలేదని, సేవా భావంతోనే ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీములు రైతులకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఏటా పట్టాదారులకు రూ. 15 వేలు, కౌలు రైతుకు రూ. 12 వేలు ఇస్తామని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత కరంటు, గృహలక్ష్మీ పథకంలో ప్రతి మహిళకు నెలకు రూ. 2500లు, పెన్షన్లు రూ. 4 వేలు అందిస్తామని, ఉన్నత విద్యకు రూ. 5 లక్షలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఎస్సీ ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇంటి జాగాలేని వారికి ఉచితంగా 250 గజాలు ఇస్తామని తెలిపారు. కాగా లక్ష్మీదేవిపేట, నర్సింగాపూర్ గ్రామాల్లో వార్డు సభ్యులు రంగిశెట్టి రవి, గోగు మల్లయ్య, పెరుమాండ్ల పున్నం, పుణ్యమూర్తి సంపత్, దిగిని సమ్మయ్య, మడిపెల్లి రాజేశ్వరి కుమార్ లతో పాటు గట్టు రవి, డా. రవీందర్‌గౌడ్ రాజయ్య, దిగిని సమ్మయ్య, మడిపెల్లి రాజశ్వరి, దొనకొండ రాజిరెడ్డి, దొనకొండ ప్రభాకర్, మోహన్ రావు, కోట మల్లేష్, మేకల సారయ్య, మారపల్లి సమ్మయ్య, ఉడుత సమ్మయ్య పార్టీలో చేరారు. అలాగే ములుగు మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన పసుల చంద్రమౌళి, పసుల సారయ్య, బొడ్డు సారయ్య, ముంజాల సారంగపాణి, బద్ది సరిత, గంప శ్రీమతి, గంటమారి తిరుపతయ్య తదితరులకు సీతక్క పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎండీ చాంద్ పాషా, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పోరిక సమ్మయ్య నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, ఎంపీటీసీ బానోత్ భాస్కర్, కొండ తిరుపతి జిల్లా అధికార కోడూరి రమేష్, ఈక సమ్మయ్య పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటనకు
# భారీగా బందోబస్తు ఏర్పాట్లు

*వరంగల్ క్రైం అక్టోబర్ 03 ప్రభాతవార్త:*



**మొదటి పేజీ తరువాయి** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిల్, హనుమకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో పాటు శంఖుస్థాపనలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ ఈ నెల 6వ తేదీన విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ సంబంధిత పోలీస్ అధికారులతో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కాకతీయ వైద్య కళాశాల నందు ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణంతో పాటు భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులతో సిపి చర్చించారు. అనంతరం రంగపేటలో నూతనంగా పోలీస్ భరోసా కేంద్రం చింతల్ ప్రాంతంలో నిర్వహించబడే బహిరంగ ప్రదేశాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సందర్శించే సమయంలో అధికారులు నిర్వర్తించాల్సిన విధులపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేశారు. ముఖ్యంగా బహిరంగ సభ ప్రాంగణం వద్ద చేపట్టాల్సిన బందో బస్తు, వాహన పార్కింగ్, మంత్రి సభాస్థలికి



చేరుకునేందు ప్రయాణించే మార్గాల్లో పోలీస్ బందోబస్తు, అలాగే సభా స్థలికి ప్రజలు ఏ.ఏ మార్గాలకుండా చేరుకోవాల్సి వుంటుందనే మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పరిశీలించారు. సమీక్షలో క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్, సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, వరంగల్, ట్రాఫిక్, క్రైమ్స్ ఏసిపిలు బోనాల కిషన్, భోజరాజు, మల్లయ్య, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, సువర్ణ, సంజీవ్, వెంకన్న, శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి...**

*టేకుమట్ల, అక్టోబర్ 03, ప్రభాతవార్త*



టేకుమట్ల మండలంలోని మహిళలు వ్యవసాయ కూలీలుగా గృహిణులుగానే కాకుండా ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి తమ కాళ్ల పై తాము నిలబడి మరో నాలుగురికి ఉపాధి చేపించే ఉద్దేశంతో మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ఇప్పించడము జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే సారి టేకుమట్ల మండలంలో రాఘవరెడ్డిపేట సెంటర్లో 80 మందికి, వెల్లంపల్లి సెంటర్లో 100 మందికి, టేకుమట్ల సెంటర్లో 120 వెలిశాల సెంటర్లో 80 మందికి మొత్తం 380 మంది ఒకేసారి ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ఇప్పించి శిక్షణ అనంతరం శిక్షణ పొందిన మహిళలకు ఉచిత మిషన్ ఇవ్వడము జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, సర్పంచులు చదువు మధుర మహేందర్‌రెడ్డి, గజ్జి సుజాత రమేష్, ఉమేందర్‌రావు, పోలాల సరోత్తంరెడ్డి, ఉద్దమారి మహేష్, పందుగ శ్రీనివాస్, ఎంపిటిసి బిక్కినేని అనిత సంపత్‌రావు, అది సునిత రాఘు, ఎపిఎం రమేష్, సిసి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.